

## రాష్ట్రంపై చలి పంజా..

2వ పేజీలో...

- వచ్చే మూడ్రోజులు మరింత చలి
- సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ




# భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ

**రెండు కేసులు నమోదు... ధృవీకరించిన అధికారులు భయాందోళనలు ప్రజలు**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 06 : కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

లక్షణాలు ఏంటి? : హెచ్ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.




## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 06 : ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు

2వ పేజీలో...



## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 06 : గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది.

2వ పేజీలో...



## షేక్ హసీనాపై బంగ్లా ఐటీసీ రెండో అరెస్ట్ వారెంట్.. అప్పటిలోగా హాజరు పర్చాలని ఆదేశం



2వ పేజీలో...

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

**కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినత**



# కిన్నెరసాని ఉపనదిలో దొంగలు పడ్డారు..!

2వ పేజీలో...

- మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా.!
- నిషారాత్రిలో అడ్డుఅదుపు లేకుండా ఇసుక రవాణా.!
- రెవెన్యూ, అధికార పార్టీ నేతలు, ప్రధాన పత్రికల పాత్రికేయులు అక్రమ దందాలో మిలాకత్
- అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న కిన్నెరసాని
- గత నెల రోజులుగా యథేచ్ఛగా సాగుతున్న దందా.!
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.!

భద్రాద్రి జిల్లా యదార్థవాది ప్రతినిధి, జనవరి 06: ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే మీడియాలో కొందరూ (ప్రధాన పత్రికలు) బూర్గంపాడు మండలంలో అక్రమాలతో రాజ్యమేలుతున్నారు. అవినీతి, అక్రమాలను వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన జర్నలిస్టులు కోట్లు సంపాదించేలనే లక్ష్యంతో అక్రమాలకు తెరలేపుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రధాన పత్రికలలో, శాటిలైట్ ఛానెల్ లో వర్కింగ్ జర్నలిస్టులుగా చలామణి అవుతూ, మీడియా అనే ముసుగు వేసుకున్న కొందరూ జర్నలిస్టులు, అధికార పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, రెవెన్యూశాఖ సిబ్బంది సహాయంతో గత నెల రోజులుగా సహజ సంపదను అక్రమంగా ఎల్లలు



2వ పేజీలో...

## రాష్ట్రంలో సుమారు 40 రైల్వే స్టేషన్ లు ఆధునీకరణ

**కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 06: 2021 నుంచి చర్లపల్లి అభివృద్ధి పనులు జరిగాయి. తెలంగాణ కు ఏది కావాలన్నా కేంద్రం సహాయం అందించింది. చర్లపల్లి అభివృద్ధి పనులపై నేను దాదాపు ఆరు సార్లు వచ్చి పర్యవేక్షించానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఈ స్టేషన్ అందుబాటులో ఉంటుంది. ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి.

మొదటిపేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** రాష్ట్రంలో చలి పంజా విసురుతున్నది. చలిగాలులకు జనం గజగజ వణుకుతున్నారు. నాలుగు రోజులుగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. 15 జిల్లాల్లో 10 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 8గంటలు దాటినా మంచు, చలి తీవ్రతతో ప్రజలు ఇంట్లోంచి బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో కనిష్ఠంగా 5.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ)లో 6, నిరుటితో పోలిస్తే అన్ని జిల్లాల్లో సాధారణ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు పడిపోయినట్టు వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. రానున్న మూడ్రోజులు రాష్ట్రంలో చలితీవ్రత ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలతోపాటు సంగారెడ్డి జిల్లాలో చలితీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం పూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలుగా, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14 డిగ్రీలుగా నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# కిన్నెరసాని ఉపనదిలో దొంగలు పడ్డారు.!

మొదటిపేజీ తరువాయి...

తిలపాపం తలపిడికెడు అన్న చందంగా మీడియా, అధికార పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, రెవెన్యూశాఖ సిబ్బంది కలిసి నిషారాత్రిలో ఇసుకను లారీలతో డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక, నాగారం గ్రామాలోని సరిహద్దుల్లో ఉన్న కిన్నెరసాని ఉపనది నుండి అక్రమంగా ఇసుకను భారీ యంత్రాల సహాయంతో టిప్పర్లలో లోడు చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు తమఖాతాలో వేసుకుంటున్నారు.




**సోంపల్లి గ్రామంలో పాత్రికేయులు అక్రమంగా ర్యాంపు :** బూర్గంపాడు మండల పరిధిలోని కిన్నెసాని పరివాహక ప్రాంతమైన సోంపల్లి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి నెల రోజులుగా అక్రమంగా ఇసుక ర్యాంపు ను ఏర్పాటు చేసుకొని జేసిబి యంత్రాలతో టిప్పర్లల్లో లోడుచేసి నిరంతరాయంగా డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే చూసే వారు ముక్కున వేలేసుకుంటున్నారు.

ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన ప్రధాన పత్రికల జర్నలిస్టులు కొందరూ మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా చేస్తుంటే స్థానిక ప్రజానీకం ఇండ్లలో దుమ్ము, దూళి, పడి రహదారులు పాడవుతున్నాయనే ఆవేదనను వ్యక్తం చేస్తూ.. బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్ధం గాక లోలోపల మదన పడుతున్నారు.

**మాజీ జెడ్పీటిసి అక్రమ ఇసుక దందా.. :** బుడ్డగూడెం గ్రామంలో అధికార పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి,అతని అనుచరులు పట్టపగలే కిన్నెరసాని ఉపనది లో జేసిబి పెట్టి ట్రాక్టర్లు ద్వారా ఇసుకను మైదాన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన డంపు చేసి రాత్రి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బుడ్డగూడెం గ్రామస్థులను ప్రసన్నం చేసుకోని, ప్రశ్నించకుండా గిరిజనులకు గోవులను కోసుకోవడాని దానంగా ఇచ్చి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. మాజీ జెడ్పిటిసి చేసే అక్రమ దందాలకు అధికారుల సపోర్టు పుష్కలంగా ఉండడంతో ప్రశ్నించాల్సిన గొంతుకలు మూగబోతున్నాయి. అర్ధరాత్రి 2 రెండు గంటల నుండి అక్రమ ఇసుక టిప్పర్లను బుడ్డగూడెం జంక్షన్ నుండి జింకలగూడెం మీదుగా సీతారమా ప్రాజెక్టు వెంబడి రవాణా చేస్తూ చెక్ పోస్ట్ ను దాటిస్తున్నారు. ప్రధాన పత్రికల పాత్రికేయులు కావడంతో ఎవరూ నోరు మెదపడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**ఒకరిని చూసి మరోకరు ఇసుక దందా.! :** మండలంలోని ప్రధాన పత్రికల పాత్రికేయులు చేస్తున్న అక్రమ ఇసుక దందాను చూసి అదే మండలానికి చెందిన శాటిలైట్ ఛానెల్, యుట్యూబ్ ఛానెల్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులు కిన్నెరసాని ఉపనది పరివాహక గ్రామాలైన నాగారం, ఉప్పుసాక ప్రాంతాల్లో అక్రమ ఇసుక దందా తగ్గేదెలా అంటూ వారి పంథాను జులుంపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న బూర్గంపాడు మండల రెవెన్యూ అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, ప్రధాన పత్రికల జర్నలిస్టులు, శాటిలైట్ ఛానెల్, యూట్యూబ్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే మీడియా మిత్రులు అడ్డుఅదుపు లేకుండా చేసే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

మొదటిపేజీ తరువాయి...

గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి...

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్-సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు. నంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

# రాష్ట్రంలో సుమారు 40 రైల్వే స్టేషన్ లు ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి...

చాలా రైళ్లు ఇక్కడి నుంచి నడుస్తాయి. ఎంఎంటీఎస్ రైళ్లు కూడా ఇక్కడి నుంచే ఘట్ కేసర్ వరకు వెళ్తాయని అన్నారు. 720 కోట్ల రూపాయలతో సికింద్రబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నాం. 1300 రైల్వే స్టేషన్ లు దేశ వ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుంది. తెలంగాణ లో సుమారు 40 స్టేషన్ లు ఆధునీకరణ చేస్తోంది కేంద్రం. రైలు కూత వినిపించని ప్రాంతాలకు కూడా రైల్వే లైన్లు వేసి రైళ్ల సౌకర్యం కల్పిస్తుంది. రైళ్ళ ప్రమాదాలకు చెక్ పెట్టేలా కవచ్ తీసుకొచ్చాం. వందే భారత్ రైళ్లు 5 తెలంగాణ కు వచ్చాయి. వందే భారత్ స్లీపర్ రైళ్లు కూడా రాబోయే రోజుల్లో వస్తే బెంగులూరు కు వెళ్లే రైలు సౌకర్యం మరింత సులభం అవుతుంది. లక్ష కోట్లతో జాతీయ రహదారి విస్తరిస్తున్నాం. కాజీపేట లో రైల్వే మానుఫాక్చరింగ్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయి. ఎంఎంటీఎస్ రైళ్ల కోసం 1000 కోట్లు గత రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అడిగాం. మేము ఎన్నో సార్లు అడిగిన ఇవ్వలేదని అన్నారు. అయినప్పటికీ మేము ముందడుగు వేసి రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. ఎంఎంటీఎస్ రైళ్లు యాదగిరి గుట్ట వరకు పొడిగించాం. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలి. లక్షల మంది ప్రయాణీకులు యాదగిరి గుట్టకు వెళ్తారు. కాబట్టి ఎంఎంటీఎస్ రైలు వస్తె సమయం ఆదా అవుతుంది. కొమరవెల్లి స్టేషన్ కూడా కడుతున్నం. చర్లపల్లి రైల్వే స్టేషన్ కు రావాలంటే అప్రోచ్ రోడ్లు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలి. యెన్నో సార్లు కేసిఆర్ లేఖ రాసిన పట్టించు కోలేదు. ఇప్పుడున్న ప్రభుత్వమైనా అప్రోచ్ రోడ్లకు కృషి చేయండి. ట్రిపుల్ ఆర్ వస్తుందని అన్నారు.



మహాదేవపూర్ మండల్ ప్రతినిధి (యదార్థవాది న్యూస్ ) :-04/01/2025 రోజున కుంట్లం గ్రామంలో రాగం రాజేందర్ గారాల పట్టి జన్మదిన వేడుక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మరియు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మరియు జక్కు, రాకేష్ శ్రీపతి బాబు , మంథని అధ్యక్షులు శ్రీ గీత భాయ్ , మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి . మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ రాగం రాజేందర్ వాళ్ల కూతుర్ని ఆయురారోగ్యాలతో , సిరిసంపదలతో విద్యాబుద్ధి ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించారు .

## జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికి పందల చర్యదోషులను కఠినంగా శిక్షించాలి: డీజేయూ డిమాండ్

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** చత్తీస్గఢ్ : జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికి పందల చర్య అని,దోషులను కఠినంగా శిక్షించాలి అని డి జే యు జాతీయ కమిటీ డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యాలతో,భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలను కోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప, హత్యలు, భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తుతెరగాలని ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్ల తీరును, వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంను తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దోషులకు కఠినంగా శిక్షించాల్సిందిగా జాతీయ కమిటీ డిమాండ్ చేసింది.జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్యను డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ (డీ జేయూ) తీవ్రంగా ఖండించింది. ఈ దారుణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని, హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని డిజేయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడుల మీద ఆందోళన వ్యక్తం చేశారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న జరల్నిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి డిజేయూ నాయకులు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కాగా, ముకేశ్ చంద్రకర్ (31) ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. అవినీతి, గిరిజన సమస్యలపై వార్తలు రాశారు. యూట్యూబ్ ఛానల్ 'బస్తర్ జంక్షన్'ను నడుపుతూ బహుళ ప్రాచుర్యం పొందారు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఆచూకీ లేని చంద్రకర్ మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ముకేశ్ చంద్రకర్ హత్యను డి జే యు తీవ్రంగా ఖండిస్తూ, అవినీతి వెలికి తీసే జర్నలిస్టులను చంపడం పిరికిపందల చర్య అని ,ఇలాంటి చర్యలకు నిజాయితీ గల జర్నలిస్టులు ఎవరు భయపడరని ఈ హత్యను ను తీవ్రంగా ఖండిస్తూ దోషులకు కఠినంగా శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు.

# షేక్ హసీనాపై బంగ్లా ఐటీసీ రెండో అరెస్ట్ వారెంట్..

మొదటిపేజీ తరువాయి...

**ఢిల్లీ,:** బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్(ఐసీటీ) ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పై మరోసారి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ ఆమెతో పాటు మరో 12 మందికి ఈ వారెంట్ జారీ చేసింది. హసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్ధిఖీ, మాజీ ఐజీ బెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డీజీ జియావుల్ అహ్సాన్ వంటి వారు కూడా ఈ జాబితాలో ఉన్నారు. వీరందరినీ ఫిబ్రవరి 12వ తేదీలోపు కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. కాగా, హసీనా దేశం విడిచి భారత్‌కు వెళ్లిపోయిన నాటి నుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తొలి వారెంట్ గతేడాది అక్టోబర్ 17న జారీ అయిన విషయం తెలిసిందే. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు ఆమెతో పాటు మరో 45 మందిపై ట్రిబ్యునల్ అరెస్ట్‌వారెంట్ జారీ చేసింది. వారెంట్లు జారీ అయిన వారిలో హసీనా పార్టీ అవామీ లీగ్ అగ్ర నేతలు ఉన్నారు. వీరందరినీ నవంబర్ 18లోగా తమ ముందు హాజరు పరచాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కాలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు ఉధృతం కావడంతో ఆగస్టు 5న హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయి వచ్చిన సంగతి తెలిసిందే.

## సీఎంఏ భేటీలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** దేశాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్ మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్ర కీలకమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఆర్థిక నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళికలో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) నైపుణ్యం ఆప్ మానమని పేర్కొన్నారు. సోమాజిగూడలోని కత్రియ హోటల్లో జరిగిన ఐసీఎంఏఐ హైదరాబాద్ రాస్టర్ నైనుండ్ జూబ్లీ ఉత్సవాలను గవర్నర్ ప్రారంభించి మాట్లాడారు. సీఎంఏ కేవలం కార్పొరేట్ విజయానికి పునాది కాదని, భారత ఆర్థిక స్థిరత్వం, ప్రపంచంలో పోటీకి మూలస్తంభమని పేర్కొన్నారు. 'విజన్ ఇండియా 2047 శ్రేయస్సు, సమృద్ధి గల భారతదేశాన్ని సూచిస్తుందని, అభి వృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్ష సవాళ్లతో కూడిన లక్ష్య మన్నారు. ఐసీఎంఏ హైదరాబాద్ రాప్టర్ చైర్పర్సన్ డా. లావణ్య మాట్లాడుతూ 60వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వ హించడం ఆనందంగా ఉందన్నారు.

# భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ

మొదటిపేజీ తరువాయి...

ఎలా సోకుతుంది? : దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికం.

హెచ్ఎంపీవీ ఎలా నివారించాలి? : తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి. తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? : దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది. హెచ్ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా? : హెచ్ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది. ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది. ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు. ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్ అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు. వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు. విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలో పైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు. ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ స్రవంతిని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కె రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సిపి శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కె రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి గారు తెలిపారు. 5 రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్, సుందర్రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, లు కమిషనరేట్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





విశాఖ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: విశాఖ ఉక్కు కర్మాగారానికి, సొంత గనులు తక్షణం కేటాయించాలని, విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలని, ఉద్యోగులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ కలెక్టరేట్ ఎదుట వందలాదిమంది ఉద్యోగులు బైఠాయించి నిరసన తెలిపారు. కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద నుంచి గాజువాక మీదుగా వందలాదిమంది ఉద్యోగులు, కార్మికులు కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీచ్ రోడ్డు మీదుగా సాగిన ర్యాలీ కలెక్టరేట్ కు చేరుకుంది. కలెక్టరేట్ వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి, స్టాపర్లు ఏర్పాటు చేసి లోపలికి అనుమతించకపో వడంతో, కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు ఎ.అయోధ్యారామ్, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సిఐటియు నాయకులు డాక్టర్ బి.గంగారావు, ఆర్ కె ఎస్ వి కుమార్, పి.మణి తదితరులు నాయకత్వం వహించారు. నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడపడానికి ఆర్థిక సాయం అందువల్లనే డిమాండ్ చేశారు. ఈనెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎనిమిదో తేదీ తర్వాత కూడా ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మికుల కు సదుపాయాలు కల్పించాలి

## ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ కు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సదుపాయాలు కల్పిస్తూ రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాల పేరిట అనేక మందిని తొలగిస్తున్నారని ఇందులో ఫిట్నెస్ ఉన్న కార్మికులకు 65 సంవత్సరాల పాటు కొనసాగించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ మేరకు ఆదివారం రోజున ఎన్టిపిసి కార్పొరేట్ సెంటర్ కార్యాలయం ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ జ్యోతి ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి వినతిపత్రం అందజేశామని అన్నారు. ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాల పేరిట అనేక మందిని తొలగిస్తున్నారని ఇందులో ఫిట్నెస్ ఉన్న కార్మికులకు 65 సంవత్సరాల పాటు కొనసాగించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన వైద్య సౌకర్యాలు అందడం లేదని స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు వైద్య సదుపాయం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికుల పిల్లల చదువుల కోసం కార్పొరేట్ తరహాలో ఇంగ్లీష్ మీడియం స్కూలు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలతో పాటు స్థానిక యువత క్రీడాకారులకు అన్ని సదుపాయాలతో కూడిన స్టేడియంలో నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎన్ టి పి సి పరిధిలోని టి జి ట్రాన్స్కో కు చెందిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను తొలగించాలని రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ లో గల సర్వీస్ రోడ్డును రామగుండం తాసిల్దార్ కార్యాలయం వరకు సౌకర్యం కలిగించే విధంగా పొడిగించాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మైనార్టీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పాల్గొన్నారు

# పి డి ఎస్ బియ్యం పట్టివేత



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: ప్రభుత్వం పేదప్రజలకు పంపిణీ చేసే పి, డి,ఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా నర్సంపేట పోలీసులు ఎస్ ఐ రవి కుమార్, ఆరున్ పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. ప్రజల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఎస్ఐ రవి కుమార్, అరుణ్‌లు అన్నారు. తమ సిబ్బంది తో కలిసి అనుమాలు రాము ఇంటివద్ద చూడగా 18 క్వింటాల్ ల అక్రమంగా నిల్వ చేసిన పి డి ఎస్ బియ్యం దాదాపు 45 వేల రూపాయలు ఉంటుందని, వాటిని పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నర్సంపేట మండలంలో ఎవరైనా పేకాట ,గంజాయి, పి, డి, ఎస్ బియ్యం, పొగాకు ఉత్పత్తులు, సంబంధిత రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## డ్రోన్ సేవలు మరింత విస్తృతంగా అమలుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలు మరింత విస్తృతంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని బంధం పల్లి లోని విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్, సర్వీసెస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నాట్లు వేసిన తర్వాత డ్రోన్ ద్వారా పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం జరుపవచ్చని అన్నారు. బం ధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ %& సర్వీసెస్ 2024 జనవరిలో ప్రారంభించి సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లాలో 22 డ్రోన్స్ విక్రయించ దం జరిగిందని, ఈ డ్రోన్స్ కు సర్వీస్ సెంటర్ ను కూడా ఇక్కడ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం విగ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ సెంటర్ వద్ద 5 డ్రోన్లు అద్దె పద్ధతిలో అందించేందుకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకు లకు విగ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ %& సర్వీసెస్ ద్వారా 2 బ్యాచ్‌లో శిక్షణ అందించడం జరిగిందని, వీరికి త్వరలో సర్టిఫికేషన్ కూడా అందిస్తామని అన్నారు. రానున్న రోజులలో డ్రోన్స్ సౌలభ్యం మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుం టామని, ప్రభుత్వం ద్వారా సబ్సిడీలను వినియోగిస్తూ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించి మరింత విస్తృతంగా వ్యవసాయ యాంత్రికరణకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం ఇప్పించండి సారు..



రాజన్న సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: రాజరాజేశ్వర (మిడ్ మానేరు) జలాశయంలో కోల్పోయిన భూమికి పరిహారం అందించాలని ఓ బాధితుడు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేశారు. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం చింతల్ ఠాణా గ్రామానికి చెందిన కొలుపుల నర్సయ్య తన తండ్రికి చెందిన సర్వే నెంబర్ 141/3 లో 10 గుంటల భూమి ఉంది. ఆ భూమి మధ్య మానేరు ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పోయారు. అయితే ఆ భూమికి సంబంధించిన రూ. 2 లక్షల 16 వేల పరిహారం ఇంత వరకు బాధితుడికి అందలేదు. కాగా 2017లో బాధితుడికి అందవలసిన చెక్కు అధికారుల తప్పిదం వల్ల ఇతరులకు చేరింది. తనకు రావలసిన పరిహారం చెక్కు ఇతరులకు అందించారని గత ఏడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, 15 సార్లు ప్రజావాణిలో మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా కలెక్టర్ స్పందించి తనకు రావలసిన పరిహారం అందించి, తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతరం పోరాటం

### పిఆర్టియు ఆధ్వర్యంలో కాలసూచిక విడుదల





తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: తాండూర్ మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కాల సూచిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. మండల జనరల్ సెక్రెటరీ మధుసూదన్ అధ్యక్షులు సంబరం శ్రీనివాస్, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాసాడి శ్రీరాములు పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు ఎమ్మార్వో గారికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి బీద సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నోటరీ లేకుండా ఎలాంటి పత్రాలు లేకుండా ప్రధానోపాధ్యాయిని స్టడీ సర్టిఫికెట్టు పరిగణలోనికి తీసుకొని కులము మరియు ఆదాయ సర్టిఫికెట్ ఇవ్వాలని చెప్పి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి మండల రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందించినారు. తదనంతరం పిఆర్టియు క్యాలెండర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ అనిల్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసాడి శ్రీరాములు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు మండల కార్యదర్శి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**దుబ్బాక, యదార్థ వాది ప్రతినిధి, జనవరి 6 :** దుబ్బాక శాశనసభ నియోజకవర్గం పరిధిలో పెండింగ్ లో ఉన్నా ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ కెనాల్స్ నిర్మాణం, భూసేకరణ పై ఇరిగేషన్, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు మరియు ఇతర మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణ పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే కాల్వల నిర్మాణానికి అవుసరమైన పెండింగ్ లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే ఇరిగేషన్,రెవిన్యూ, పోలీస్, సర్వే అధికారులు చెరువులను పరిశీలించి చెరువశిఖంలో పంటలు వేయకుండా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దుబ్బాక నియోజకవర్గంలో వంగిన కరంట్ పోల్స్, వంగిన వైర్స్, చెడిపోయిన ట్రాన్సఫర్మర్స్ ను పరిశీలించి సరిచేయాలన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నదని నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బంది కలుగకుండా సాగునీరు సరఫరా చెయ్యాలని అదేవిదంగా రైతులకు మరియు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ వ్యవసాయానికి మరియు విద్యా సంస్థలకు, ఆసుపత్రులకు, గ్రామపంచాయతీలకు గృహలకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, కాళేశ్వరం ప్రాజెక్టు యూనిట్ 1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీత, ఇరిగేషన్ ఇఇ నారాయణ, ఎస్ఇ ఎలక్ట్రీసిటీ చంద్రమోహన్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.



## డైరీ క్యాలెండర్ ఆవిష్కరణకు తరలిన ఉద్యోగులు

**సూర్యాపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరణకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి సోమవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ కేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే జానిమియా, జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్క్ నుండి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి బయలుదేరుతూ వారు మాట్లాడారు .ఉద్యోగులకు రావలసిన పీఆర్సి, పెర్విజన్ కమిషన్ డిఎ, పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ ఇతర బిల్లుల బకాయిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి లేదా రెండవ తారీకు లోపు వేతనాలు పడడం ఎంతో సంతోషకరమైన విషయమని వారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యోగులందర్నీ పిలిపించుకొని మిగతా సమస్యల గురించి తెలుసుకొని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ వర్మ, పోటు వెంకటేశ్వరరావు, గడ్డం చిరంజీవి, చిత్తలూరి అశోక్, లలిత, నాగమ్మ, బచ్చలకూరి శ్రీనాథ్, సైదులు, శ్రీనివాస్ రావు, మోహినుద్దీన్, అలివేలు, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన

### –జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల, యదార్థవాది, ప్రతినిధి, జనవరి 6 :** జగిత్యాల పట్టణంలోని ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్.. సోమవారం రోజున పట్టణంలోని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశానుసారంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసినారు. ఈవీఎంల భద్రత ప్రతి నెల చేసే తనిఖీలో భాగంగా ఈరోజు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ మధు సుదన్, ఎలక్షన్ సూపర్డెంట్ , ఎమ్మార్వో పాల్గొన్నారు. అనతరం జిల్లా ఎన్నికల అధికారి. కలెక్టర్ ఓటర్ల జాబితా తుది ప్రచురణ ను విడుదల చేసారు .జగిత్యాల జిల్లాలో ఈనెల ఆరవ తేదీ నాటికి 7,20,566 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు. అలాగే సర్వీస్ ఓటర్లు 237 నమోదయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారు రిజిస్టర్ నేషనల్, స్టేట్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు ప్రచురణ చేసిన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ జాబితాను అందజేశారు. ఆయా పార్టీల ప్రతినిధుల నుండి అభిప్రాయాలను సేకరించారు.



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి, 6 :** అందరికీ అందుబాటులో రెప్కో హోమ్ ఫైనాన్స్ సేవలు అందిస్తుందని రెప్కో హోమ్ ఫైనాన్స్ రీజనల్ డెవలప్మెంట్ మేనేజర్ చింత శ్రీధర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో రేప్కో హోమ్ ఫైనాన్స్ కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గృహ అవసరాలకు, వ్యాపారులకు, చిరు వ్యాపారులకు, ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగులకు, పెన్షనర్లకు అతి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు సుమారుగా 60 బ్రాంచ్ లు ప్రారంభించినట్లు, సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతుండడంతో ఇక్కడ నూతనంగా బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో సైతం మా బ్రాంచ్ లను ఏర్పాటు చేసి సులభతరమైన పద్ధతుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఆర్. సెల్వం, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ జి లింగరాజు, జువెలరీ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా నాయకులు అంతటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### –జాతీయ రహదారిపై బైఠాయించిన దుబ్బాక ఎమ్మెల్యే



**దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** తెలంగాణ రాష్ట్ర రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారి ఏదైతే ఎన్నికల హామీలు భాగంగా ప్రతి రైతుకు సంవత్సరానికి 15000 రూపాయలు రైతుబంధు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి సంవత్సరం కాలం పాటు రైతుబంధు ఎగపెట్టి మళ్లీ మరోసారి రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి సంవత్సరం రైతులకు 12 వేల రూపాయలు మాత్రమే ఇవ్వగలమని చెప్పి రైతులను మోసం చేసి ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలవడానికి ఎన్ని అబద్ధాలు అయినా ఆడచ్చని మరోసారి రుజువు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తాలో రైతులతో కలిసి ఈరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారితో పాటు దుబ్బాక నియోజకవర్గం లోని పలు గ్రామాల రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను కచ్చితంగా ఇచ్చేవరకు ఈ ప్రభుత్వాన్ని ఎండగడితేనే ఉంటాం అని రైతుల పక్షాన కచ్చితంగా మా పోరాటాన్ని మరో తెలంగాణ ఉద్యమంగా కూడా తీర్చిదిద్దడానికి ఏమాత్రం వెనకడుగు వేయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల వేతనాలు పెంచాలి

### –ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు




**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** జిల్లా కేంద్రంలోని హెచ్పీసీఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల యొక్క వేతనాలను తక్షణమే పెంచాలని ఏఐటీయూసీ (రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల అనుబంధం మొదటి రోజు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం ఉందని ఆయన అన్నారు. రెండు సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ ఆరు నెలల అదనపు కాలమైన వారి యొక్క సమస్యలను పెడచెవిన పట్టి వారి జీతభత్యాలను పెంచకుండా కాలయాపన చేయడం శోచనీయమని తక్షణమే యాజమాన్యం స్పందించి చర్చల ద్వారా వారి యొక్క జీతభత్యాలను పెంచి ఇతర సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నం చేయవలసిందిగా యాజమాన్యాన్ని కోరారు లేని ఎడల సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించినారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్పీసీఎల్ ట్యాంక్ డ్రైవర్ల అధ్యక్షులు ఎస్కే బాబా కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఆల్ టాంకర్స్ డ్రైవర్స్ అందరు పాల్గొన్నారు.

(టి.జి.ఓ.) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. (టిజిఓ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొందించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టీజీఓ యూనియన్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు సమర సేన్ దేవానంద్, కార్యదర్శి ఎస్ డీ జబీ ఉల్లా, జిల్లా అధికారుల సంఘం ( డోర్స్) అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కార్యదర్శి శేషాద్రి,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వి. శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టి.జి.ఓ. అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల విస్తరణ

### –సిరిసిల్ల టిజిఓ ఆఫీస్ బెరియర్స్ నియామకం
### –పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీధర్
### –అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రొసీడింగ్స్ అందజేత



**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యుల నియామకం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజ్యాంగం లోని నిబంధనల ప్రకారం డిసెంబర్ 11, 2024 నాడు సిరిసిల్ల జిల్లా లో నిర్వహించిన సమావేశంలో 2024-25 నుంచి 2026-27 వరకు 3 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఆఫీస్ బెరియర్స్ ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా శివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.హెచ్.ఎం. ఎల్ మోతిలాల్, జాయింట్ సెక్రెటరీగా ఈఈ రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డిఎంఓ గా పనిచేస్తున్న జి.అనిల్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేములవాడ మిషన్ భగీరథ గ్రిడ్ చెందిన ఏఈఈ కంది వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్ నియామక పత్రాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందించడం జరిగింది. అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వంగరీ శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా విడుదల

**సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత్ ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 4 లక్షల 76 వేల 435 ఓటర్లతో జిల్లా తుది ఓటరు జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో 2 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళా ఓటర్లు 2 లక్షల 47 వేల 46 మంది , పురుష ఓటర్లు 2 లక్షల 29 వేల 352 మంది, ఇతర ఓటర్లు 37 మంది నమోదయ్యారని, జిల్లాలో మొత్తం 169 సర్వీస్ ఓట్లు ఉన్నాయని కలెక్టర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాల్లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు



**సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై, ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 89 నమోదు చేయడం జరిగింది,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి, 6 : రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టి ఎన్నికల మేనిఫెస్టోలో పదిహేను వేయిలు ఇస్తానని పన్నెండు వేలకు కుదించి తెలంగాణ రైతులను దగా చేస్తూ ,ఇచ్చిన హామీలను మంటగలుపుచున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ప్రకటించి వారి పట్ల బంధువుగా మారి రైతుబంధు సకాలంలో అందిస్తే దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాబంధువుగా మారిందని, గత ప్రభుత్వం రైతుబంధు ప్రకటిస్తే పదివేలు బిచ్చం అన్నరు. మరిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేమిటని, పదిహేను వేయిలు ఇష్టానని మాట మార్చి నువ్వు పెంచిన రెండు వేలు ముష్టి వేస్తున్నవా అని అన్నారు. తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తనని వరంగల్ సభలో రాహుల్‌గాంధీ చెప్పారని, మరిప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్‌గాంధీ ఎక్కడున్నరని ప్రశ్నించారు.. తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలుచేసి కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే, ఇచ్చిన హామీలకు కోతపెడుతూన్నారని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా అని మరోసారి రుజువైందని, స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటేందుకే రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని..ఈద్రోహాన్ని రైతులు ఎప్పటికీ క్షమించరని విమర్శించారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతూ,యాసంగిలో సుమారు 66-70 లక్షల ఎకరాలకు రేవంత్ సర్కార్ కోత పెట్టిందని ఆరోపించారు. మొన్నటివరకు రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా పంట సాగు చేసిన భూమికి మాత్రమే రైతు భరోసా ఇస్తామని బహిరంగంగా ప్రకటించి. ఇప్పుడేమో సాగు యోగ్యమైన భూమికి ఇస్తామని చెప్తున్నాడని . మొదట చెప్పినట్టుగా పంటలు సాగు చేసిన భూమికి మాత్రమే ఇస్తారా? లేక సాగు ఆమోదయోగ్యమైన భూమికి ఇస్తారా? ఇందులోనూ కోత పెడతారా స్పష్టం చేయలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత,సుద్దాల చంద్రయ్య,హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : వైద్య చికిత్సల పరంగా పేరు తెచ్చుకుంటున్న తన ఆసుపత్రి పై కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని స్థానిక వర్షిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం డి కూటాల రాంబాబు తెలిపారు. సోమవారం తన ఆస్పత్రిలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ ఆసుపత్రికి వస్తున్న మంచి పేరు ప్రఖ్యాతలను చూసి వోర్వలేఖనే భద్రత సౌకర్యాలు, పరికరాలు లేవని కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారని ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని ఇప్పటికైనా తమ ఆసుపత్రిపై దుష్ప్రచారలుమనలని అన్నారు. వైద్య చికిత్సల పరంగా తమ ఆసుపత్రి వైద్య ఆరోగ్యశాఖ విధి విధానాలకు లోబడి రూపొందించామని ఎలాంటి లోపాలు లేవని ఈ సందర్భంగా అయన స్పష్టం చేశారు.

ఉన్నా ప్రాధాన్యత ఉన్న పథకాలు కల్పిస్తున్నాం ప్రభుత్వం 4 వ తేది జరిగిన క్యాబినెట్ లో తెలంగాణ రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ,భూమిలేని పేదలకు పన్నెండు వేలు రూపాయలు జనవరి 26 నుండి అమలు చేయడానికి సిద్దంగా ప్రభుత్వం ఉందని సోమవారం హుస్నాబాద్ మీడియా సమావేశం లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కీ గ్యాస్ అందిస్తున్నాం, 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం. నలబై శాతం డైట్ చార్జీలు పెంచాం..యాబై అయిదు వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. రైతు భరోసా దానిని 12 వేలకు పెంచి,భూమి లేని పేదలకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం.త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తాం.గత ప్రభుత్వం10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదు.బీజేపీ , బి ఆర్ ఎస్ కలిసి ఒకే ఎజెండా తో ఒకే స్వరం తో మాట్లాడుతున్నారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు.రైతు వ్యతిరేక చట్టాలు తెస్తున్నారు,మీ అసమర్థత



వల్ల రైతు సంఘం నాయకుడు దల్జీర్ సింగ్ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.మీరు పాలిస్తున్న రాష్ట్రాల్లో సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నారా...? 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశారా అంటూ ప్రశ్నించారు.రైతులకు అవమానిస్తుంది మిరా..మేమా..?మీరు రైతులకు మద్దతు ధర ఇస్తామన్నారు.రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు.పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద మళ్ళీ ఎందుకు అప్లై చేసుకోవాలన్నారు,గత ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టింది .రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇస్తామన్న ప్రతి హామీ అమలు చేశాం.ఆర్థిక పరిస్థితుల పై అనేక సందర్భాల్లో శ్వేత పత్రం అడిగాం..అప్పుడు ఏనాడు జవాబు చెప్పలేదు.పైన పటారం లోనా లోటారం అన్న విధంగా వ్యవహరించారు.మీరు ఇచ్చిన హామీల పై ఒకసారి సమీక్ష చేసుకొని చర్చకు రండి మేము సిద్దంగా ఉన్నాం మీరు సిద్దమా ఆని సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని బదనం చేయడానికి చూస్తున్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షమే,సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం.వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తున్నాం.గల్ఫ్ బాధితులకు చరిత్రలో మొదటి సారి 5 లక్షలు ఇచ్చాం, కానీ గుట్టలకు,రోడ్ల, రాళ్ళు,వ్యవసాయ యోగ్యం లేని భూములకు రైతు భరోసా ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ చెబుతుంది, ఎంత వరకు సమంజసం ప్రజలు నిర్ణయిస్తారు, యూపీఏ ప్రభుత్వంలో 72 వేల కోట్ల రుణమాఫీ చేశాం.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది. త్వరలోనే పూర్తవుతుంది,బీజేపీ ప్రభుత్వం కి రైతుల మీద ప్రేముంటే మేము ఇస్తున్న రైతు భరోసా కి మీరు పన్నెండు వేలు జమ చేయండి, తెలంగాణ నూతన రాష్ట్రం తెలంగాణ ప్రయోజనాలకు ఏం చేస్తారో చెప్పండి. మేము రైతుల సంక్షేమానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడియం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి, 6 : ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (61) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పింఛన్ల కొరకు-03, భూ సమస్యల- 20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం సూర్యాపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఆదశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఉన్నత స్థాయిలకు ఎదిగినప్పుడే అందరూ గౌరవిస్తారని ఆ దిసాగా అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మరియు అదేవిధంగా వాహన చోదుకులు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు అధికం కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవి. విద్య సాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంప్లా, పి ఈ టి రేహమతుల్ల, హెల్త్ సూపర్వైజర్ జానీ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో

### -జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉంది.
### -సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు 95 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో జరిగిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,50,000 దరఖాస్తులు వాటిని పూర్తి స్థాయిలో 99.5 శాతం విచారణ జరిపి ఆన్ లైన్ చేశారని ఆయన అన్నారు.

## చెస్ లో నోబెల్ వరల్డ్ రికార్డు

### -న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన చెస్ క్రీడాకారుడు అరవింద్
### -చిన్నారి బింద్రశ్రీకు సర్టిఫికెట్ అందజేసిన ఐఎంఏ అధ్యక్షులు



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో సోమవారం నోబెల్ వరల్డ్ అనుమతితో అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు న్యాయ నిర్ణేతగా అరవింద్ విచ్చేసి, 2 నిమిషాల టార్గెట్ 50 పజిల్స్ లో చెక్ మెట్ చెస్ పోటీ నిర్వహించగా ఏడేళ్ల చిన్నారి "బ్రిందశ్రీ" కేవలం 1 నిమిషం 49 సెకండ్లలో.. 50 పజిల్స్ లో చెక్ మెట్ పెట్టి నోబెల్ వరల్డ్ రికార్డు సాధించి ప్రపంచ రికార్డు ను సృష్టించింది. ఈ చెస్ పోటీని ఇంటర్నేషనల్ చెస్ కీడాకారుడు న్యాయ నిర్ణేతగా అరవింద్ సమక్షంలో వీడియో రికార్డ్ చేసి మెయిల్ ద్వారా నోబెల్ వరల్డ్ రికార్డుకు పంపించనున్నట్లు ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ తెలిపారు. నోబెల్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన బింద్రశ్రీకు మిర్యాలగూడ ఐ ఎం ఏ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్ బహుమతిని అందజేశారు. బిందశ్రీ కు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మా శెట్టి శ్రీనివాస్ ( డైమండ్) రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, వనిత క్లబ్ డైమండ్ అధ్యక్షురాలు మా శెట్టి గీత, కార్యదర్శి సేవిత ఉప్పల శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోల సైదులు ముదిరాజ్, పట్టణ ప్రముఖులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

## కెసిఆర్ ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ ఏమ్మెలే పద్మ



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : మాజీ ఏమ్మేలే, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పద్మా దేవేందర్ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కి వెళ్లారు. ఈ సందర్భంగా కెసిఆర్ గారికి పుష్పగుచ్చం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పద్మాదేవేందర్ రెడ్డి కు కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా పార్టి పై వివరాలు తెలుసుకున్న కెసిఆర్.. కాంగ్రెస్ పార్టీని సాద్యం కానీ హామీలతో ప్రభుత్వం ఇబ్బంది పడుతున్న విషయాన్నీ ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని, రాబోయే స్థానిక ఎన్నికలలో పూర్తి అదిపత్యాని సాదించాలని ఇందుకు జిల్లా పార్టి నాయకులూ, కార్యకర్తలు సిద్దం కావాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాజీ ఏమ్మేలే శ్రీమతి పద్మ దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు పద్మాదేవేందర్ రెడ్డి ని హైదరాబాదులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## గల్ఫ్ లో చిక్కుకున్న మహిళకు అండగా మంత్రి లోకేష్




అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 : ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. తమ సమస్యలను, కష్టాన్ని తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారు. ఉపాధి కోసం ఖతర్ దేశానికి వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన శ్రీ సత్యసాయి జిల్లా కదిరికి చెందిన షేక్ రషీదను రక్షించి, క్షేమంగా కుటుంబ సభ్యుల వద్దకు చేరారు. బతుకుదెరువు కోసం ఖతర్ వచ్చిన తనను యజమాని అనేక చిత్రహింసలు పెడుతున్నాడని, కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశానికి వచ్చేందుకు టికెట్ బుక్ చేసుకున్నప్పటికీ క్యాన్సిల్ చేశారని, పాస్ పోర్ట్ కూడా లాక్కున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తనను ఎలాగైనా రక్షించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను వేడుకున్నారు. తక్షణమే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా రషీదను స్వదేశానికి రప్పించారు. సాయం అడిగిన వెంటనే స్పందించి స్వదేశానికి చేరేలా చొరవ చూపిన మంత్రి లోకేష్ కు రషీద ధన్యవాదాలు తెలిపారు.

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: రామగిరి మండలం పన్నూరు కు చెందిన కళాధర్ రెడ్డి విద్యారత్న అవార్డును అందుకున్నారు. గత నెల విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎన్నికై 15-12-2024 రోజున ఢిల్లీ రాజధాని సాయి మందిరంలో అవార్డు కార్యక్రమానికి కొంతమంది అనివార్య కారణాల వలన రానివారికి అం ఉన్నదులో నేను ఇట్టి అవార్డులను ఆదివారం రోజు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇవ్వడం జరిగింది ఇట్టి అవార్డును నేను విద్యారత్న నేషనల్ అవార్డును డి ఎస్ ఏ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల సుదర్శన్ మరియు జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూ పెల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు అందజేసినారు నేను మా విద్యార్థులు అత్యధిక ముత్తరంలో సహాయము సమాజంలో అంటరానితనము పాఠశాలలో సహపంక్తి భోజనాలు అన్ని కులాలు సమానంగా ఏర్పాటు చేయడం మూఢనమ్మకాలపై అనేక కార్యక్రమాలు ఏర్పాటువిద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఏర్పాటుకు ప్రజలను చైతన్యముఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధనవీటిని దృష్టిలో ఉంచుకొని ఇట్టి అవార్డుకు ఎంపిక జరిగిందిఇట్టి అవార్డుకు సెలక్షన్ కమిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి జ్యోతి మరియు రాష్ట్ర కమిటీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు జాతీయ సభ్యులు ఇట్టి అవార్డును ఆదివారం సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వారి చేతుల మీదుగా నాకు అందజేశారు

చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసిపోరని దాదాపు చాలా మంది అంచనా వేశారు. బీజేపీ ఏదో ఒకటి చేసి కూటమి ఏర్పాటు కాకుండా చూసుకుంటుందన్నభరోసాలో దిలాసాగా వైసీపీ నేతలు కూడా ఉన్నారు. చివరకు పట్టుబట్టి సాధించి మరీ కూటమిని ఏర్పాటు చేశారు. అయితే కూటమి ఏర్పాటు తర్వాత కూడా దీనిపై అనేక రకాలుగా ప్రచారం సాగింది. అభ్యర్థుల ఎంపికలోనూ, సీట్ల కేటాయింపుల్లోనూ విభేదాలు తలెత్తుతాయని భావించారు. కానీ ఎన్నికలకు చాలా కంఫర్ట్ గా మూడు పార్టీలు కలిసి వెళ్లడంతో ఆశలు పెట్టుకున్నవాళ్లంతా అవాక్కయ్యారు. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈరకమైన ప్రచారం ఆగలేదు. మంత్రి వర్గం ఏర్పాటు దగ్గర నుంచి మొదలయిన ఈ ప్రచారం ఇంకా సాగుతూనే ఉంది. అసంతృప్తులు బయలుదేరుతాయని ఎవరికి వారు ప్రత్యర్థులు అంచనా వేసుకున్నారు. కానీ అంతా సాదాసాదీగా, సాఫీగా జరిగిపోయింది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీ సమయంలోనూ అనేక వదంతులు షికార్లు చేశాయి. నామినేటెడ్ పోస్టుల కోసం ఇటు జనసేన, అటు బీజేపీ పట్టుబడుతుందన్న ఊహాగానాలు చెలరేగగా అవి ఊహలకే పవన్, చంద్రబాబులు పరిమితం చేశారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఎలాంటి అసంతృప్తులు రాలేదు. ఒకవేళ పార్టీ నేతల్లో ఉన్న ఇంకా అనేక పదవులు వచ్చేవి ఉండటంతో మౌనంగా ఉన్నారన్నా అనుకోవాలి. కానీ ఇక్కడ ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి... అగ్రనేతలు అందరూ వ్యాఖ్యలు వెలువడలేదు. ఒకసారి హోంశాఖపైన ఆయన నేరుగా కామెంట్ చేయడం కొంత కలకలం రేపింది. ఎందుకంటే హోంశాఖను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తుండటంతో తేడా కొట్టిందన్న కామెంట్స్ వినపడ్డాయి. కానీ చంద్రబాబు వెంటనే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టి తామిద్దరమూ ఒక్కటేనన్న సంకేతాలను ఇటు పార్టీ నేతలకు, అటు ప్రత్యర్థులకు బలంగా పంపగలిగారు. ఇద్దరూ ఇప్పటి వరకూ ఏ అంశంపైనా విభేదించుకున్న దాఖలాలు లేవు. ఇకముందు కూడా ఉండవన్న ధీమా ఆ పార్టీల క్యాడర్ లో కనపడుతుంది. ఎందుకంటే పవన్ అడిగింది చంద్రబాబు కాదనడం లేదు.. అలాగే చంద్రబాబు చెప్పినదానికి పవన్ కల్యాణ్ ఓకే అని చెబుతుండటమే ఇందుకు ప్రధాన కారణం. పట్టు విడుపులతో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. రాజకీయంగా జగన్ ను ఎదుర్కొనాలంటే కలసి ప్రయాణంచేయడం ఒక్కటేనన్న అభిప్రాయానికి ఇద్దరు నేతలు వచ్చారు. అందుకే ఎవరేమి అన్నా, ఏ విషయంలోనైనా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. పైగా పవన్ కల్యాణ్ ఏకంగా పదేళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఆకాంక్షించారంటే ఆయన ఏ రేంజ్ లో చంద్రబాబు అంటే గౌరవమో చెప్పకనే తెలుస్తోంది. సో.. ఇద్దరూ విడిపోతారన్న ఆశలు ఎవరు పెట్టుకున్నా అవి అడియాసలు కాక తప్పవు బ్రదరూ...

# సంక్రాంతికి వస్తున్నారా...రావట్లేదా

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** కాలర్ ఎగరేసుకుంటూ తిరిగే కొడాలి నాని ఇప్పుడు కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా వెళ్లారు. ఎంతగా అంటే ఆయన కనిపించి కొన్ని నెలలు అవుతుంది. ఓటమి పాలయిన తర్వాత కొత్తలో కనిపించి కొంత హడావిడి చేసినట్లు కనిపించినా తర్వాత మాత్రం ఆయన మళ్లీ గాయబ్ అయ్యారు. ఆయన హైదరాబాద్ కే పరిమితమయ్యారంటున్నారు. ఆయన సన్నిహితులు, అనుచరులు ఎవరైనా కలవాలని భావించినా హైదరాబాద్ కు రావాలని సూచిస్తున్నారట. ఆయన గుడివాడకు వచ్చికూడా చాలా రోజులయింది. ఇక సంక్రాంతి పండగకు కొడాలి నాని వస్తారా? రారా? అన్న చర్చ కూడా గుడివాడ ప్రాంతంలో జోరుగా సాగుతుంది. ఇక తాజాగా కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయనను కూడా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని తాను కూడా ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలని నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఎలాంటి ఫలితాలు వస్తాయో మొన్నటి ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీనికి ప్రధాన కారణం అభివృద్ధి పనులను పక్కన పెడితే ఆయన వాడిన భాష రాష్ట్ర స్థాయిలో జనంలో పెద్ద చర్చగా మారింది. రచ్చగా మారి అది ఓటర్లపై ప్రభావం చూపిందంటున్నారు. 2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు. ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. అయితే ఆయన చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన విమర్శలతో జనంలోకి చొచ్చుకుని మరింతగా వెళ్లవచ్చునని అనుకన్నారు కానీ అది రివర్స్ అయింది. ఆయన మాటలు, బూతులు విన్న వారంతా ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అందుకే కౌంటింగ్ జరుగుతున్నసమయంలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి కొడాలి నాని పెద్దగా యాక్టివ్ గా లేరు. ఎందుకంటే ఆయనకు కేసుల భయం పట్టుకుంది. తనను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తారని తెలుసు. ఇప్పటికే కొడాలి నాని అనుచరులు అనేక కేసుల్లో అరెస్ట్ అయ్యారు. ఇదేజిల్లాలో మరో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా కేసులు నమోదు అయ్యాయి. దీంతో కొడాలినాని కూడా కొంత కేసుల భయం పట్టుకుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి కొడాలి నాని విషయంలో వెనక్కు వెళ్లవద్దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వత్తిడులు కూడా ఎక్కువయ్యాయంటున్నారు. అదే సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ లోనూ కొడాలి నాని పేరు మొదటి పేజీలో ఉందన్న కామెంట్స్ ఆయనకు నిద్రలేకుండా చేస్తున్నాయి.

# కుట్టు మిషన్ పంపిణీ

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** గోదావరిఖని ప్రాంతానికి చెందిన కె. సునీతకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, శతాబ్ది క్లబ్ సహకారంతో, డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్. వి.రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు లయన్ సిహెచ్ . కిషన్ రావు, కోశాధికారి లయన్ ఓల్లల. సురేష్ కుమార్ చేతుల మీదుగా కుట్టీ మీషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, దశాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి అని. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి అని అన్నారు. శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు కిషన్ రావు ను అడగగానే స్పందించి తమ క్లబ్ లయన్ సభ్యుల సహకారంతో డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా మిషన్ ఇచ్చినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు శతాబ్ది క్లబ్ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది క్లబ్ లయన్ సభ్యులు ముకుంద రెడ్డి, మహేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, ఓం ప్రకాష్, అమరేశ్వర్, సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణజింకను చంపిన చిరుత..

### షాక్‌తో మరో ఏడు మృతి

### పటేల్ విగ్రహం సమీపంలో ఘటన

గాంధీనగర్: గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ సమీపంలోని జంగిల్ సఫారీ పార్కులోకి చొరబడిన చిరుత ఓ కృష్ణ జింకను చంపగా దీన్ని చూసి భయంతో షాక్‌కు గురైన మరో ఏడు కృష్ణ జింకలు కూడా మరణించాయి. జనవరి 1వ తేదీ తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనపై గుజరాత్ అటవీ శాఖ దర్యాప్తు ప్రారంభించింది. కేవడియా అటవీ డివిజన్ పరిధిలోని పార్కులోకి పటిష్టమైన కంచెను తప్పించుకుని ఓ 2 లేక 3 సంవత్సరాల వయసున్న చిరుత చొరబడింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహమున్న ప్రదేశానికి సమీపంలో ఈ పార్కు ఉంది. చిరుత పులులు అధికంగా ఉన్న శూల్పనేశ్వర్ అభయారణ్యం దీనికి అత్యంత సమీపంలోనే ఉంది.



# ముక్కోటి వైభవం

## శుక్రవారం వైకుంఠ ఏకాదశి

ధనుర్మాస సంతసాన్ని రెట్టింపు చేసే పర్వం వైకుంఠ ఏకాదశి. దక్షిణాయనంలో యోగనిద్రలో ఉన్న మహావిష్ణువు ఈ రోజే మేల్కొంటాడని శాస్త్రం చెబుతున్నది. స్థితికారుడైన శ్రీహరిని మేల్కొల్పడానికీ, ఆ స్వామిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతలూ వైకుంఠానికి తరలివెళ్తారు. ఉత్తర ద్వారం నుంచి పురుషోత్తముణ్ని దర్శించుకొని ఉప్పొంగిపోతారు. దేవతలే కాదు.. ఇలాతలంలో మనుషులు కూడా వైష్ణవాలయాలకు పోటెత్తుతారు. ఉత్తర ద్వారం గుండా వెళ్లి విష్ణుమూర్తి విశేష రూపాన్ని చూసి జన్మ తరించిందన్న భావనకు లోనవుతారు. ఏడాదిలో వచ్చే అన్ని ఏకాదశులూ ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నవే! ముక్కోటి ఏకాదశి కూడా విశేషమైనదే. అయితే, ప్రతి ఏకాదశినీ చాంద్రమానం అనుసరించి చేసుకుంటాం. ముక్కోటి ఏకాదశిని మాత్రం సౌరమానం ప్రకారం జరుపుకొంటాం. సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించిన తర్వాత వచ్చే శుక్ల ఏకాదశిని 'వైకుంఠ ఏకాదశి'గా చేసుకోవాలని శాస్త్రం నిర్దేశించింది. అందుకే ఈ పర్వం ఒక్కోసారి మార్గశిర మాసంలో, ఒక్కోసారి పుష్యమాసంలో వస్తుంటుంది. ముక్కోటి దేవతలు వైకుంఠ ద్వారంలో మహావిష్ణువును దర్శించుకుంటారు కాబట్టి దీనిని 'ముక్కోటి ఏకాదశి' అని కూడా పిలుస్తారు. ముందుగా దేవతలకు దర్శనమిచ్చిన శ్రీహరి%ొ% ఉత్తర ద్వారం ద్వారానే ప్రయాణించి భూలోకానికి వచ్చాడనీ, మురాసురుడు అనే రాక్షసుణ్ని సంహరించాడని పురాణ కథనం. ముక్కోటి ఏకాదశి నాడు వేకువ జామునే నిద్రలేవాలి. అవకాశం ఉన్నవాళ్లు నదీస్నానం చేయాలని పెద్దల మాట. లేనిపక్షంలో అభ్యంగన స్నానం ఆచరించి.. వైష్ణవాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలి. శారీరకంగా ఆరోగ్యం సహకరించిన వారు ఆనాడు పూర్తి ఉపవాసం పాటించాలి. వీలైనంత ఎక్కువ సమయం విష్ణుచింతనలో కాలం గడపాలి. విష్ణుకథలు వినడం, విష్ణునామాన్ని సంకీర్తనం చేస్తూ మనసును దైవానికి సమీపంగా ఉంచే ప్రయత్నం చేయాలి. మర్నాడు ఉదయం విష్ణుపూజ చేసి, అతిథికి భోజనం పెట్టి, ద్వాదశి పారణం (భోజనం) చేయాలి.

మనకు ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, ఆపై మనసును పదకొండో ఇంద్రియంగా చెప్పారు పెద్దలు. ఈ ఏకాదశ ఇంద్రియాలూ మంచి మార్గంలో ప్రవర్తించడం 'వైకుంఠ ఏకాదశి' లక్ష్యం. 'కుంఠం' అంటే లోపం. ఏ లోపం లేకుండా ఉండటం అంటే 'వికుంఠం'. అంటే సక్రమంగా వ్యవహరించటం. పదకొండు ఇంద్రియాలకు వికుంఠ స్థితిని ప్రసాదించే పర్వదినం వైకుంఠ ఏకాదశి. మనసు, ఇంద్రియాలూ, వీటి ప్రవృత్తులు కోటాను కోట్లు. ఆ మనసు సత్వ, రజ, స్తమో గుణాల ప్రకారం పనిచేస్తుంది. ఆ ప్రవృత్తులను ముక్కోటి దేవతలుగా సంకేతరూపంలో చెప్పారు పెద్దలు. ఈ ప్రవృత్తులన్నీ 'ఉత్తర' ద్వారం వెంబడి ప్రయాణించడం అంటే 'యోగసాధన' అని అర్థం. అలా యోగసాధన సక్రమంగా సాగినప్పుడు కలిగే దివ్యానందమే హృదయంలో కలిగే విష్ణు దర్శనం. ఆనాడు జీవుడి మనః ప్రవృత్తులు ఉన్న మార్గం కన్నా ఉన్నతమైన మార్గంలో ప్రయాణిస్తాయి. అదే ఉత్-తర-ద్వార దర్శనం. ఈ అంతరార్థాన్ని గమనించి ప్రవర్తించిన వేళ ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినం మొక్కుబడిగా మిగిలిపోక సార్థకం అవుతుంది.

**విష్ణు రూపం:** ఏకాదశి శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన తిథిగా చెబుతారు. పూర్వం ముర అనే రాక్షసుడితో విష్ణుమూర్తి యుద్ధం చేశాడు. యుద్ధ సమయంలో అలసిపోయిన విష్ణువు కాసేపు నిద్రిస్తాడు. ఇదే అదునుగా విష్ణువును సంహరించడానికి మురాసురుడు ప్రయత్నిస్తాడు. అప్పుడు విష్ణువు దేహం నుంచి ఓ దివ్యతేజస్సు ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని సంహరిస్తుంది. ఆ రోజు ఏకాదశి కావడంతో, విష్ణుమూర్తి తన తేజస్సును ఏకాదశి అని సంబోధించాడు. తన దేహం నుంచి ఉద్భవించి తనను రక్షించిన ఏకాదశితో మహావిష్ణువు.. 'మమ భక్తాశ్చ యే లోకాః తవ భక్తాశ్చ యే నరాః త్రిషు లోకేషు విఖ్యాతాః ప్రాప్స్యంతి మమ సన్నిధిం' అంటాడు. అంటే ఎవరు తనను, ఏకాదశీ దేవిని ఆరాధిస్తారో వాళ్లు ముల్లోకాల్లో కీర్తిని, చివరగా మోక్షాన్ని పొందుతారని వరం ఇస్తాడు. ఏకాదశిని ఆరాధించడం అంటే, ఆ రోజున ఉపవాసం ఆచరించి, భగవత్ ధ్యానంలో సమయం గడపడమే!

**ఉత్తమ దర్శనం:** దేవతలకు ఉత్తరాయణం పగటి సమయంగా, దక్షిణాయనం రాత్రివేళగా పేర్కొంటారు. ఉత్తర-దక్షిణాయనాలకు సంధిలో వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయంగా అభివర్ణిస్తారు. ఈ బ్రాహ్మీ ముహూర్తంలో వచ్చే శుక్ల ఏకాదశి అత్యంత పవిత్రమైనది. ఆ రోజు దేవతలంతా వైకుంఠానికి వెళ్లి ఉత్తర ద్వారం నుంచి వైకుంఠనాథుడిని దర్శనం చేసుకుంటారు. ఈ నేపథ్యంలో శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని పొందడం కోసం వైష్ణవ ఆలయాల్లో వైకుంఠంతో సమానమైన రత్న మందిరాన్ని నిర్మించి, ఉత్తర దిక్కుగా స్వామిని దర్శించి తరిస్తారు.

## టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

### పడిపోయిన తల్లీకూతురు



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు త్రుటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.



## రోజూ ఒక కప్పు దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే

# ఏం జరుగుతుందో తెలుసా..?

ఎరుపు రంగులో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా మనకు దానిమ్మ పండ్లు కనిపిస్తాయి. ఇవి మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కనుక దానిమ్మ పండ్లను మనం ఎప్పుడైనా తినవచ్చు. సాధారణంగా చాలా మంది కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా శస్త్ర చికిత్స జరిగినప్పుడు మాత్రమే దానిమ్మ పండ్లను తింటుంటారు. లేదా వాటి రసం తాగుతుంటారు. కానీ వాస్తవానికి ఈ పండ్లను మనం రోజూ తినాలి. అయితే ఈ పండ్లను తినడం ఇష్టం లేనివారు వీటి జ్యూస్‌ను అయినా సరే రోజూ తాగవచ్చు. రోజూ ఒక కప్పు మోతాదులో దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. గుండె పనితీరుకు..: దానిమ్మ పండ్లలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్

పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం దానిమ్మ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. చర్మం యవ్వనంగా కనిపిస్తుంది..: దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలు తగ్గిపోతాయి. దానిమ్మ పండ్ల జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మెదడు యాక్టివ్‌గా మారుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగితే శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇలా దానిమ్మ పండ్ల రసాన్ని రోజూ సేవించడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

నుంచి ఉపశమనం పొందుతారని తాజా అధ్యయనం వెల్లడించింది. 'బ్రెయిన్ స్టిమ్యులేషన్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయన నివేదిక ప్రకారంశీర్ష నాడిని ఉత్తేజపరచినపుడు ఒత్తిడి, నైరాశ్యం నుంచి ఉపశమనం పొందవచ్చు. అమెరికాలోని 84 ప్రాంతాలకు చెందిన 500 మందిపై ఈ అధ్యయనం జరిగింది. వీరి ఛాతీ లోపలి భాగంలో పేస్‌మేకర్ వంటి డివైస్‌ను అమర్చి పరీక్షించగా వీరిలో నైరాశ్యం లక్షణాలు బాగా తగ్గాయి. అయితే ఈ విధానం ఖరీదు కాబట్టి ఇప్పట్లో ఈ విధానం ప్రజలకు అందుబాటులోకి రాకపోవచ్చు.

## నలుగురితో కలవకపోవడం.. ఒంటరిగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల ముప్పు..



న్యూఢిల్లీ: స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసుండటం మానసిక ఆరోగ్యాన్ని చక్కగా ఉంచడంతో పాటు గుండె జబ్బులు, గుండెపోటు, టైప్ 2 డయాబెటిస్, ఇన్ఫెక్షన్ల లాంటి వ్యాధులు రాకుండా నిరోధించే అవకాశం ఉందని తాజా అధ్యయనం తేల్చింది. యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, ఫుడాన్ యూనివర్సిటీ యూకే బయె బ్యాంక్‌లోని 42 వేల మంది డాటాను విశ్లేషించిన తర్వాత ఈ వివరాలను వెల్లడించింది. నలుగురితో కలవకపోవడం, ఒంటరిగా ఉండటం వల్ల రక్తంలో ఉండే నిర్దిష్ట ప్రొటీన్లు ఇన్ఫ్లమేషన్(నొప్పి, మంట), రోగనిరోధక శక్తి ప్రతిస్పందన, ఒత్తిడి నియంత్రణ వంటి తీవ్ర అనారోగ్య పరిస్థితులను పెంపొందిస్తాయని వారు కనుగొన్నారు. ఆక్సిటోసిన్ లాంటి హార్మోన్లను ఏడీఎమ్ అనే కీలక ప్రోటీన్ నియంత్రిస్తున్నదని పరిశోధకులు గుర్తించారు. భావోద్వేగాలు, సామాజిక సంబంధాల ప్రాసెసింగ్‌కు బాధ్యత వహించే ఈ ప్రోటీన్ స్థాయిలు ఎక్కువైతే మరణ ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు.

# మద్యపానంతో క్యాన్సర్ ముప్పు

**7రకాల క్యాన్సర్లకు కారణమవుతున్న ఆల్కహాల్**
**దాని సేవనంలో సురక్షిత మోతాదు ఉండదు**
**అమెరికా సర్జన్ జనరల్ నివేదికలో వెల్లడి**



న్యూయార్క్ : సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది. మద్యపానంలో సురక్షిత మోతాదు అనేదేమీ ఉండదని, ఎంత తాగినా ఆరోగ్యానికి నష్టం తప్పదని స్పష్టం చేసింది. పొగాకు లాగానే మద్యపానం కూడా క్యాన్సర్‌కు కారణమవుతుందని స్పష్టం చేసింది. మద్యపానంతో క్యాన్సర్ ముప్పుపై శుక్రవారం అమెరికా సర్జన్ జనరల్ డాక్టర్ వివేక్ మూర్తి ఒక నివేదికను విడుదల చేశారు. అమెరికాలో వైద్యపరంగా సర్జన్ జనరల్ హోదా కీలకమైనది. దేశాధ్యక్షుడు స్వయంగా నియమించే సర్జన్ జనరల్.. దేశ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మార్గదర్శకాలను జారీ చేస్తారు. 2014 నుంచి అమెరికన్ క్యాన్సర్ సొసైటీతో పాటు వివిధ సంస్థలు క్యాన్సర్‌పై చేసిన అధ్యయనాల ఆధారంగా అమెరికా సర్జన్ జనరల్ ఈ నివేదికను విడుదల చేశారు. మద్యపానం వల్ల రొమ్ము, కొలొరెక్టల్(పెద్ద పేగు), అన్నవాహిక, కాలేయ, నోటి, గొంతు, స్వరపేటిక క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొన్నది. ధూమపానం వల్ల 19 శాతం క్యాన్సర్ కేసులు, 29 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని, అధిక శరీర బరువు వల్ల 7.8 శాతం క్యాన్సర్ కేసులు, 6.5 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఈ రెండింటి తర్వాతి స్థానంలో మద్యపానం ఉందని, 5.6 క్యాన్సర్ కేసులకు, 4 శాతం క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమని వెల్లడించింది. యూవీ రేడియేషన్ కంటే మద్యం వల్లే క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నట్టు తెలిపింది. మహిళలకు ఎక్కువ ముప్పు: అమెరికాలో ఏటా లక్ష క్యాన్సర్ కేసులకు, 20 వేల క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమవుతున్నదని ఈ నివేదిక వెల్లడించింది. మద్యపానం చేసే మహిళలకు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుందని ఈ నివేదిక పేర్కొన్నది. బ్రెస్ట్ క్యాన్సర్ కేసుల్లో దాదాపు 17 శాతం వాటికి మద్యపానం కారణం కావొచ్చని తెలిపింది. మహిళలు వారానికి కేవలం రెండు డ్రింక్స్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు పురుషుల కంటే వారిలో ఎక్కువగా ఉంటున్నదని వెల్లడించింది.

## ఈడీ విచారణకు హాజరయిన విజయ్ సాయి రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: కాకినాడ పోర్ట్ సెజ్ కేసులో నేడు ఈడి విచారణకు విజయ సాయిరెడ్డి హాజరయ్యారు. కాకినాడ సీ పోర్ట్, సెజ్ కి సంబంధించి అక్రమంగా షేర్ల బదలాయింపు వ్యవహారంలో ఈడీ దర్యాప్తు చేస్తుంది. కర్నాటి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఏపీ సిఐడి లో నమోదైన కేసు ఆధారంగా మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది. ఈడీ గతంలో నోటీసులు జారీ చేసింది. పార్లమెంటు సమావేశాల కారణంగా విజయసాయిరెడ్డి హాజరు కాలేదు. దీంతో సోమవారం విచారణకు రావాలని ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. బషీర్బాగ్ లోని ఈడీ కార్యాలయంలో ఈడి విచారణకు విజయ్ సాయి రెడ్డి హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం



రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: స్థానిక ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలోరాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు 12 వెయ్యిల రూపాయలు చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం మరియు స్వీట్లు పంపిణీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాదరబోయిన రవికుమార్, దిటి బాలరాజు, మాట్లాడుతూ....కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాము. ఈ పథకాలన్నీ జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినోత్సవం నుంచి ప్రారంభమవుతాయి. ఆరోజుకు ఒక ప్రత్యేకత ఉంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతపల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాతా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయన ఓదెలు, చుక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్, మాలెం మధు, బుర్ల శ్రీనివాస్, ఎండి గఫూర్, బాబు మియా, కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్, పూసల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతుల కిరణ్, శోభ, శారద, రజిత, కనక లక్ష్మి, సుజాత, పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ దేశం ప్రపంచంలోనే అత్యధిక కాఫీని ఎగుమతి చేస్తుంది..

## భారత్ ఏ స్థానంలో ఉందో తెలుసా ?

ప్రపంచవ్యాప్తంగా కాఫీని ఇష్టపడేవారికి కొరత లేదు. ముఖ్యంగా యూరప్ దేశాల్లో కాఫీ ఎక్కువగా తాగుతారు. అయితే ప్రపంచంలో అత్యధికంగా కాఫీ ఉత్పత్తి చేసే దేశం ఏంటో తెలుసా? ప్రపంచ స్థాయిలో భారతదేశంలో కాఫీ మార్కెట్ ఎంత పెద్దదో కూడా ఈ రోజు ఈ కథనంలో తెలుసుకుందాం. **కాఫీ ప్రేమికులు:** భారతదేశంలో చాలా మంది ప్రజలు టీ తాగుతారు. అదేవిధంగా, యూరోపియన్ దేశాలతో సహా ప్రపంచంలోని చాలా దేశాలు ఎక్కువగా కాఫీ తాగడానికి ఇష్టపడతాయి. విదేశాలలో కాఫీని ఇష్టపడేవారు, రోజంతా అనేక కప్పుల కాఫీ తాగేవారు ఉన్నారు. అంతే కాదు విదేశాల్లో టీ స్టాళ్లు కనిపించవు. ఎక్కడ చూసినా కాఫీ షాపులే దర్శనమిస్తున్నాయి. ప్రపంచంలోని చాలా దేశాల నుండి ఐరోపాకు కాఫీ ఎగుమతి కావడానికి ఇదే కారణం.



**ఈ దేశాల్లో కాఫీ అత్యధికంగా ఉత్పత్తి అవుతుంది:** ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో కాఫీ ఒకటి. అయితే కాఫీ ఎక్కువగా ఉన్న దేశాలు ఏవో తెలుసా? కాఫీ ఉత్పత్తిలో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉందని, తరువాత వియత్నాం, కొలంబియా ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, ఇథియోపియా, ఇండోనేషియాలో కాఫీని పండిస్తారు, ఈ దేశాలు మొదటి ఐదు కాఫీ ఉత్పత్తిదారుల జాబితాలో చేర్చబడ్డాయి. **భారతీయ కాఫీ:** భారతదేశంలో కూడా కాఫీ పెద్ద సంఖ్యలో ఉత్పత్తి అవుతుంది. అంతే కాదు అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ కాఫీకి మంచి డిమాండ్ కూడా ఉంది. అయితే గత కొన్నేళ్లుగా భారత కాఫీ మార్కెట్‌లో చాలా వృద్ధి కనిపిస్తోంది. ఐరోపా దేశాల్లో ఇండియన్ కాఫీకి డిమాండ్ పెరగడమే దీనికి అతిపెద్ద కారణం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ డేటా ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) నవంబర్ నెల నాటికి, కాఫీ మొత్తం ఎగుమతుల్లో మొదటిసారిగా ఒక బిలియన్ డాలర్లను దాటింది. నివేదిక ప్రకారం, ఏప్రిల్, నవంబర్ మధ్య, కాఫీ ఎగుమతులు 1146.9 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 29 శాతం పెరుగుదలను చూపుతుంది. **యూరప్‌లో ఇండియన్ కాఫీకి డిమాండ్:** భారతీయ కాఫీకి ముఖ్యంగా యూరోపియన్ దేశాలలో డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇందులోనూ రోబస్టా కాఫీకి అత్యధిక డిమాండ్ ఉంది. ఇదొక్కటే కాదు, యూరప్ నుండి రోబస్టా కాఫీకి అధిక డిమాండ్ కారణంగా, దాని ధర అమాంతం పెరిగింది.

## పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: పిల్లల అలవాట్లు, ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి సానియామీర్జా అన్నారు. సీసా స్పేస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 'మొబైల్ ఫోన్, ట్యాబ్, ఐపాడ్లకు పిల్లలు అతుక్కుపోతున్నారు. అన్నం తినే సమయంలోనూ చేతిలో డివైస్ లేకపోతే ముద్ద దిగడంలేదు. ఒక తల్లిగా నేనూ బాధితురాలినే.. పిల్లలకు ఆరోగ్యం, ప్రశాంతమైన వాతావరణంలో చదువు అనేది ముఖ్యం. అందుకు స్పేస్లో భాగస్వామిని కావాలని నిర్ణయించుకున్నాను' అని ఆమె పేర్కొన్నారు. చిన్నారులకు సరైన దిశానిర్దేశం చేసి నపుడే అద్భుతమైన భవిష్యత్తును అందుకుంటారన్నారు. ఆటలు, ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులతో వచ్చి ఉండేలా ఇక్కడ సౌకర్యాలు ఉన్నాయని సీసా స్పేస్ కో-ఫౌండర్ కొణిదెల శ్రీజ పేర్కొన్నారు. స్వాతి గునుపాటి ఏడాది వయసున్న పిల్లల నుంచి టీనేజర్ల వరకూ అవకాశం కల్పిస్తు న్నామన్నారు.

# కోహినూరు వజ్రం అసలు యజమానులు ఎవరు?



వజ్రం అంటే చాలా మందికి ఠక్కున గుర్తొచ్చేది కోహినూర్ వజ్రం. దీన్ని వజ్రాల్లో రారాజుగా కూడా చెబుతుంటారు. ఎందుకంటే ప్రపంచంలోనే అత్యంత విలువైన వజ్రంగా రాజ్యమేలుతుంది. కొన్ని వేల ఏండ్ల చరిత్ర కలిగిన ఈ కోహినూర్ వజ్రం చాలా చరిత్రను కలిగి ఉంది.మన తెలుగు నేలపై దొరికిన ఈ వజ్రం కోసం చరిత్రలో చాలా యుద్ధాలు కూడా జరిగాయి. ఈ క్రమంలో ఎన్నో రాజవంశాల చేతులు మారింది ఇది. చివరకు మన భారతదేశం దాటి బ్రిటన్ చేరింది.కోహినూర్ వజ్రంఅనగానే చాలా మందిఆసక్తి చూపిస్తుంటారు. అయితే ఈ పేరువింటే ఇప్పుడుచాలా మందిలోబాధ కలుగుతుంది. దానికి కారణం లేకపోలేదు. ఎందుకంటే ఈ విలువైన వజ్రం ఒకప్పుడు భారతదేశానికి చెందినది. కానీ ఇప్పుడు చేతులు మారి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయింది. ఇక ఈ కోహినూర్ డైమండ్ చాలా మంది చేతులు మారింది. కోహినూర్ కి ఒక సుదీర్ఘమైన, ఆసక్తికరమైన కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. దీని ప్రయాణం భారతదేశం నుంచి ఇంగ్లాండ్ వెళ్లి రాణి కిరీటంలో చేరడంతో మాత్రమే ఈ చరిత్ర ముగియలేదు. కొహినూరు వజ్రాన్నిఎవరు కొన్నారు అనుకుంటున్నారా? కానీ ఈ వజ్రాన్ని అసలెవ్వరూ కొనలేదట. అంతేకాదు దీన్ని ఇప్పటి వరకు ఎప్పుడూ ఎవరూ కొనగోలు మాత్రమే కాదు అమ్మలేదు కూడా. దీన్ని ఎల్లప్పుడూ బహుమతిగా ఇస్తుంటారు. లేదంటే యుద్ధంలో గెలుచుకున్నప్పుడు దీన్ని బహుమతిగా గెలిచారు. ఇక ఈ కోహినూర్ వజ్రం అసలు యజమాని ఎవరు అనే సందేహాలు కూడా చాలా మందిలో ఉన్నాయి. ఇక దీని గురించి చరిత్రలో, వార్తల్లో చాలావిని ఉంటారు, చదివుంటారు. కానీ ఈ వజ్రం అసలు యజమాని ఎవరో చాలా మందికి తెలియదు. అయితే ఈ కోహినూర్ వజ్రం కాకతీయ రాజులది అని సమాచారం. వారు దీన్ని భద్రకాళీ దేవికి అలంకరించేవారని చరిత్ర చెబుతుంది. ఢిల్లీ సుల్తాన్ల చేతిలో కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓటమి పాలయ్యారు. ఆ సమయంలో సంధి భాగంగా అపారమైన సంపదతో పాటు కోహినూర్ వజ్రాన్ని కూడా ఢిల్లీ సుల్తాన్ లకు ఇచ్చారట రాజు. కోహినూర్ వజ్రం దాదాపు 800 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని కొల్లూరు గనిలో లభించిందట. దీని బరువు 186 క్యారెట్లు అని సమాచారం. అయితే అప్పట్లో అతిపెద్ద వజ్రం కూడా ఇదే. ఇక 14వ శతాబ్దంలో అల్లావుద్దీన్ ఖిల్జీ కాకతీయ రాజులపై దాడి చేసి ఈ వజ్రాన్ని దక్కించుకున్నారు అని సమాచారం. ఆ తర్వాత అనేకమంది చేతులుమారింది ఈ వజ్రం. చివరకు బ్రిటీష్ వారి దగ్గరకు చేరింది. వాళ్లు తమ మహారాణి కిరీటంలో పొందుపరిచారట. నేటికీ కోహినూర్ వజ్రం ప్రపంచవ్యాప్తంగా ఐశ్వర్యానికి ప్రతీకగా నిలుస్తుంది.



వయోబేధం లేకుండా సంక్రమిస్తున్న వ్యాధుల్లో షుగర్ కూడా ఒకటి. చిన్న వయస్సులోనే ఇది సంక్రమిస్తే ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు అనేకం. ఎక్కువగా పిల్లల్లో కనిపించే టైప్ 1 మధుమేహం (షుగర్) ప్రమాదకరంగా మారుతోంది. ఇది ఆటో ఇమ్యూన్ డిజార్డర్. ఇది ఎక్కువశాతం పిల్లల్లోనే కనిపిస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ పిల్లలు మాదిరిగానే మధుమేహం సోకిన వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తారు. అవగాహనా లేమితో తల్లిదండ్రులు త్వరగా గుర్తించలేకపోతున్నారు. బరువు తగ్గిపోవటం, విపరీతమైన దాహం, ఆకలి, కడుపులో నొప్పి, వాంతులు లాంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి. వ్యాధి నిర్ధారణ తర్వాత ఆందోళన చెందకుండా డాక్టరు సూచించిన మేరకు ఇన్సులిన్ తీసుకోవటం, ఆహారపు అలవాట్లలో స్వల్పమార్పులతో సాధారణ జీవితాన్ని గడపొచ్చు. టైప్ 1, టైప్ 2 డయాబెటీస్ మధ్య తేడాలను కూడా తెలుసుకోవాలి.

టైప్ 1 మధుమేహం ముఖ్యంగా చిన్న పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి బయట పడటానికి ఎక్కువ సమయం పట్టదు. బరువు తక్కువగా ఉంటారు. జీవితాంతం ఇన్సులిన్‌పై ఆధారపడి ఉండాల్సి వుంటుంది. టైప్ 2 మధుమేహం యువకులు, మధ్య వయసు, ముసలివారిలో వస్తుంది. ఇందులో వ్యాధి లక్షణాలు లేకుండా ఎక్కువ సంవత్సరాలు షుగర్ ఉండే అవకాశం ఉంది. వీరికి అధిక బరువు పెద్ద సమస్య. శారీరక శ్రమ తక్కువగా ఉండే వారిలో బయటపడుతుంది. కుటుంబంలో వేరే వారికి ఉండే అవకాశం ఉంది. ప్రారంభ దశలో ఇన్సులిన్ అవసరం ఉండదు. ఇన్సులిన్, మధుమేహ పరీక్షలు భారమైన కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి.

టైప్ 1 మధుమేహం వచ్చిన పిల్లలు తమ సమస్యలను బయటికి చెప్పుకోలేరు. అందువల్ల, పై లక్షణాలు కనిపిస్తే పిల్లలను సరిగ్గా పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మధుమేహం చాలా రోజులు పరిశీలన చేయకుండా వదిలేస్తే తీవ్రమైన అవయవ నష్టానికి దారి తీస్తుంది. టైప్ 1 మధుమేహం పిల్లలు శిశువులుగా, పసిబిడ్డలుగా ఉన్నప్పుడైనా లేదా కొన్నిసార్లు యుక్త వయస్సులో ఉన్నప్పుడైనా రావొచ్చు. దీనిని జువెనైల్ డయాబెటిస్ అని కూడా అంటారు. పిల్లల శరీరంలో సహజంగా అవసరమైన స్థాయిలో ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోతే దానిని ఇన్సులిన్ ఆధారిత మధుమేహం అని కూడా పిలుస్తుంటారు.

తల్లిదండ్రులు పాటించాల్సినవి: టైప్ 1 డయాబెటిస్ అనేది జీవితాన్ని మార్చే వ్యాధి. ఎందుకంటే అకస్మాత్తుగా, తల్లిదండ్రులు తమ పిల్లలలో వ్యాధిని ఎదుర్కోవటానికి వారి జీవనశైలిలో అనేక మార్పులు చేయాలి. ఇన్సులిన్ ఇంజెక్షన్లు ఎలా ఇవ్వాలో, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా ఎలా పర్యవేక్షించాలో వారు నేర్చుకోవాలి. టైప్ 1 డయాబెటీస్ ఉన్న పిల్లల్లో దాని నిర్వహణ చాలా ముఖ్యం. వ్యాధిని అదుపులో ఉ గుర్తించారు. పిల్లలలో టైప్ 1 మధుమేహం కూడా కొన్నిసార్లు ప్యాంక్రియాస్‌కు (క్లోమగ్రంధికి) ఇన్‌ఫెక్షన్ ప్యాంక్రియాటైటిస్ కారణంగా వస్తుంది.

ఎలా వ్యాప్తి చెందుతుందంటే: కుటుంబంలో తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల్లో ఎవరికైనా ఉంటే అది పిల్లలకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పిల్లల్లో ఈ మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచడానికి కొన్ని జన్యువరమైన కారకాలు కూడా కారణమవుతాయి. టైప్ 1 మధుమేహం ఏ వయస్సులోనైనా వృద్ధి చెందుతుంది. 4 నుండి 7 సంవత్సరాలు, 10 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గలవారిలో సాధారణంగా ఉంటుంది.

చికిత్సలు ఏమిటంటే: చిన్నపిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవటానికి ఎన్నో అధునాతనమైన ఇన్సులిన్ ఇంజక్షన్లు, ఇన్సులిన్ పెన్స్, ఇన్సులిన్ పంపులు అందుబాటులో ఉన్నాయి. నిరంతరం షుగర్ లెవల్స్‌ను తెలియజేసే పరికరం సిఎంఎస్ లాంటి నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. డాక్టరు సిఫారసు చేసిన ఇన్సులిన్‌ను మాత్రమే వాడాలి. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలి. వీటి ద్వారా పిల్లల్లో వచ్చే టైప్ 1 షుగర్‌పై విజయం సాధించొచ్చు. జీవితంలో వీరు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించటం సాధ్యమేనని ఎంతో మంది టైప్ 1 షుగర్ బాధితులు నిరూపించారు.

ఆరోగ్యకరమైన ఆహారం: పిల్లల్లో ఆరోగ్యకరమైన చక్కెర స్థాయిని నిర్వహించటానికి మంచి పౌష్టికాహారాన్ని చేర్చాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్, లీన్ ప్రొటీన్, తృణధాన్యాలు వంటి అనేక పోషకాహారాలు ఉండాలి. కార్బొహైడ్రేట్లు కూడా ఉండేలా చూసుకోవాలి.

లక్షణాలు ఏమిటంటే: తరచూ మూత్రవిసర్జన, విపరీతమైన ఆకలి, బాగా దాహం, చిరాకు, మానసిక అలజడి, ప్రయత్నించకుండానే బరువు తగ్గడం, తలనొప్పి, వికారం, తరచుగా ఇన్ఫెక్షన్లు, అర్థరాత్రిళు మూత్ర విసర్జన, అలసట, బలహీనత, మసక దృష్టి, పక్క తడిపే అలవాటు.

శాతం ఎక్కువ) కురిసింది. ఈ ఏడాదీ నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సమృద్ధిగా వర్షాలు కురిశాయి. దాంతో భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం భూగర్భ జలమట్టం సగటున 7.6 మీటర్లకు చేరుకుంది. భూగర్భ జలమట్టం పెరిగిన జిల్లాల్లో శ్రీసత్యసాయి జిల్లా (12.69 మీటర్లు) మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో ప్రకాశం జిల్లా (8.52 మీటర్లు), మూడో స్థానంలో పల్నాడు జిల్లా (7.97 మీటర్లు) ఉన్నాయి. అంబేడ్కర్ కోనసీమ జిల్లా(1.16 మీటర్లు), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (1.31 మీటర్లు), పార్వతీపురం మన్యం జిల్లా(1.52 మీటర్లు)లో అత్యల్పంగా పెరిగాయి. 26 జిల్లాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా పెరగడంతో బోరు బావుల కింద రబీలో పంట సాగుకు, వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు ఉండవని అధికారవర్గాలు చెబుతు న్నాయి. భూగర్భ జలాల లభ్యతలో బాపట్ల జిల్లా (2.63 మీటర్లతో) ప్రథమ స్థానంలో ఉంది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా (2.64 మీటర్లు) రెండో స్థానంలో, గుంటూరు జిల్లా (3.39 మీటర్లు) మూడో స్థానంలో నిలిచాయి. భూగర్భ జలాల లభ్యత కనిష్టంగా ఉన్న జిల్లాల్లో తూర్పుగోదావరి జిల్లా (21.66 మీటర్లతో) ప్రథమ స్థానంలో నిలవగా.. ఏలూరు జిల్లా(17.59 మీటర్లు) రెండో స్థానంలో, అన్నమయ్య జిల్లా (13.67 మీటర్లు) మూడో స్థానంలో నిలిచింది.

## క్రైస్తవ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ కు దరఖాస్తులు

**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద క్రైస్తవ మహిళల నుండి కుట్టు మిషన్ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 20 లోగా ఆన్ లైన్ tgobmms.cgg.gov.in, https://demo4.cgg.gov.in/TGOBMMS/sewingForm.action ద్వారా చేసుకోవాలని ఆయన తెలిపారు. నిరుద్యోగ, నిరుపేద మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఏవైనా సందేహాలు ఉంటే 040-23391067 కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డ్, ఆదాయ దృవపత్రం గ్రామీణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రు. 1,50,000, పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రు. 2,00,000 లక్షలు మించకుండా వుండాలన్నారు. అలాగే వయస్సు 18 నుండి 55 సం.ల సంవత్సరాలు మద్యన ఉండాలని, ఆధార్ కార్డ్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా టైలరింగ్ కోర్స్ నేర్చుకొని, టైలరింగ్ సర్టిఫికేట్ ను కలిగి ఉండాలని, కనీస విద్యార్హత 5వ తరగతి కాగా కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇస్తారని తెలిపారు.

## మానవత్వం చూపిన మిత్రబృందం



**కమాన్‌పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** రామగిరి మండలం: పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం మరియు వారి భార్య తిరుప చెవిటి, మూగా అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఒసీపీ టు ,రిలే ఎ కార్మికులు , పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం మరియు వారి కుల బంధువుల సహకారంతో 40000 రూపాయలను జమ చేసి ఈరోజు తిరూప కు అందజేయడం జరిగింది. మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని ,మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం ,బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం.ఐ.ఏం బ్యానర్లు జెండాలతో నిండిన ఆరాంఘర్ చౌరస్తా

**రాజేంద్రనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** రూ 99.74 కోట్ల ఖర్చు తో నిర్మించబడ్డ ఆరాంఘర్ జూ పార్క్ నూతన ఫ్లైఓవర్ ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్న నేపధ్యంలో ఆరాంఘర్ ప్రాంతం ఎంఐఎం బ్యానర్లు, జెండాలతో నిండిపోయింది. మొత్తం ఏం.ఐ.ఏం బ్యానర్లు జెండాలు కట్టేసిన సందర్భంగా స్థానిక రాజకీయం వేడెక్కింది. ముందుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్, ఇప్పుడు స్థానిక బీజేపీ నాయకులు ఫోన్లు చేసి మరీ చెప్పిన అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు.

# ఎర్త్...ఎవరికి... బెర్త్... ఎవరికి

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6 :** రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల పాలనను పూర్తి చేసుకుంది. ఇంకా ఏడాది కూడా కాలేదు. అయితే అప్పుడే రాష్ట్రంలోని మంత్రులను మార్చుతారా? కొంతమందికి ఉద్వాసనం పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని చర్చ రాష్ట్రంలో ఊపందుకుంది. ఇదే విషయంపై ఇటు కూటమి పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో కూటమి ప్రభుత్వంలోని ప్రధానంగా టీడీపీ మంత్రుల్లో కొంతమందికి గుండెల్లో భయం మొదలైంది. తమ పోస్టు ఉంటుందో, ఊడుతోందని అభద్రతా భావంలో ఉన్నారు. అయితే రాష్ట్రంలో మంత్రులను మార్చుతారనే చర్చ మంత్రి పదువుల ఆశావహులకు మాత్రం సంతోషాన్ని కలిగిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది నెలలు కాకుండానే ఈ చర్చ తెరపైకి వచ్చింది. అయితే దీనికి కొన్ని కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానా యుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ తదితరులు పనితీరు బాగానే ఉన్నప్పటికీ? కొంత మంది మంత్రులు పనితీరు సరిగ్గా లేదని చర్చ జరుగుతోంది. కొంత మంది మంత్రులను వివాదాలు కూడా వెంటాడుతున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన గజపతినగరం ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కోనసీమ జిల్లాకు చెందిన రామచంద్రాపురం ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణా జిల్లాకు చెందిన నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వంటి వారిని ఇటీవలే వివాదాల చుట్టుముట్టాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వంటి వారు కూడా గతంలో వివాదాలకు కేంద్రం అయ్యారు. దీంతో రాష్ట్రంలో మంత్రుల మార్పు జరుగుతోందని చర్చ జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గం 26 మందితో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 25 మందితో మంత్రి వర్గం ఉంది. ఒక స్థానం ఖాళీగా ఉంది. అది జనసేన స్థానం. దాన్ని జనసేన నేత నాగబాబుతో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతోందని చర్చ జరుగుతోంది. ఈ మంత్రి వర్గ విస్తరణలోనే కొంత మందికి మంత్రి పదవి ఉద్వాసన పలికే అవకాశముందని?. కొత్త వారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఏ సామాజిక వర్గం నుంచి మంత్రిని తొలగిస్తే, ఆ సామాజిక వర్గం నుంచే మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మంత్రులను మార్చాల్సి వస్తే ఇప్పుడున్నవారిని తొలగించి? టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రులు కళా వెంకట్రావు, పితాని సత్యనారాయణ వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కొంతమంది మంత్రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇటు కార్యకర్తలు, అటు ప్రజలు మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సందర్భంలో కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినంతగా లేదని స్పష్టం అయింది. అందువల్లనే పట్టుమని పది నెలలు కూడా గడవక ముందే కొంత మంది మంత్రుల పట్ల వ్యతిరేకత మొదలైంది. ఇది ప్రభుత్వానికి, టీడీపీ పార్టీకి నష్టంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వాటిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే మంత్రుల పనితీరుపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎందుకంటే మంత్రి సుభాష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లాస్ పీకినట్లు ఆడియో రికార్డు సోషల్ మీడియాలో కూడా కొద్దిరోజుల కిందట వైరల్ అయింది. ఇలా మంత్రివర్గ సమావేశాల్లోనూ, ఇతర సమయాల్లో పనితీరు బాగోలేని మంత్రులకు, వివాదాలకు కేంద్ర బిందువు అయిన మంత్రులకు క్లాస్ తీసుకుంటున్నారని తెలుస్తోంది. మంత్రితీరు పని ఎలా ఉంది? పని చేయని మంత్రులెవరని సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని టీడీపీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారు

### పీజీఆర్ఎస్ కు కేవలం 17 మంది మాత్రమే ఫిర్యాదు

**విజయనగరం యదార్థవాది ప్రతినిధి, జనవరి 6:** విజయనగరం జిల్లాలో పోలీసులు సక్రమంగానే పని చేస్తున్నారటానికి నిదర్శనమే పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కేవలం 17 మంది మాత్రమే హాజరవ్వటం. తమ,తమ బాధలను ఫిర్యాదుల రూపంలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా సమస్యల పిర్యాదుల వేదికకు తమ గోడును విన్నవించుకున్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. మస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ. సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, సమస్యలను వివరించి, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తీసుకున్నారు. ఈ మేరకుజిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఆపై నా వద్దకు వచ్చి సిబ్బంది పనితీరు పైఅలాగే కేసు పూర్వపరాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ పైకనుక్కునేందుకు పోలీస్ బాస్ నేరుగా సంబంధింత స్టేషన్ హౌస ఆఫీసర్లతో అక్కడిక్కడే బాధితుల ముందే శాఖా సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 17 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 2, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లుగా 4,ఇతర అంశాలకు సంబంధించినవి 7 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారాస్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలనిఅధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ ఎస్.శంకరరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 06,:** నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

సందేహం లేదు. భారతదేశంలో గొప్ప ప్రజాస్వామ్యం పరిడవిల్లుతోందని ప్రపంచ వేదికల పైన ఉచిత ప్రసంగాలు చేస్తున్న స్థితిని చూసిన మన భారతమాత కన్నీరు పెడుతోందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తొండ ముదిరి ఊసరవెల్లి ఐన చందంగా చిరు వ్యాపారస్తులుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించి బడా వ్యాపారస్తులుగా అనతి కాలంలోనే ఎదిగిపోతున్నారు. అంతటితో ఆగకుండా వారి వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత రెట్టింపు చేసుకోవడానికి రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేస్తున్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంట్లలో అడుగు పెట్టి వారి వ్యాపార సామ్రాజ్యానికి అనుకూల చట్టాలను తయారు చేసుకుంటున్నారు. ఆ చట్టాలను వారి చుట్టాలుగా వాడుకుంటున్నారు.

ముఖ్యంగా ఈ అప్రజాస్వామిక,అసాధారణ పోకడలు ఈ తెలుగు రాష్ట్రాల్లో జోరందుకున్నాయి.గత అర్ధ దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో చోటు చేసుకున్న అసహజ పరిణామాలే ఇందుకు చక్కని ఉదాహరణ. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలనే పేద,మధ్య తరగతి తల్లిదండ్రుల కోరికనే తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు అందివచ్చిన అవకాశంగా మారింది.ఉదాహరణకు "ఏ" అనే ఒక కోర్సు కు అప్పటివరకు ఆరు లక్షల చిల్లర ఉన్న ఫీజును అమాంతం 12 లక్షల వరకు పెంచి తీసుకోవడానికి అప్పటి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడకుండా , స్వార్థ ప్రయోజనాల కోసం,రాజకీయ మిత్రుల స్వప్రయోజనాల కోసం మాత్రమే తీసుకున్న నిర్ణయం అని ఇట్టే అర్థం అవుతుంది.ఒకవేళ పెంచాల్సిన అవసరం వస్తే యాభై వేలో,లక్షనో పెంచాలి కానీ అమాంతం ఉన్న ఫీజును రెట్టింపు చేయడం అంటే మమ్మల్ని దారి దోపిడీ చేసి దండుకోవడమేనని బాధిత వైద్య విద్యార్థినీ,విద్యార్థులు వారి ఆవేదనను వెలిబుచ్చుతున్నారు.ఇదిలా ఉండగా కొంతమంది విద్యార్థులు ఇదే అంశంపై న్యాయస్థానాలను ఆశ్రయించగా విద్యార్థులకు అనుకూలంగా తీర్పులు సైతం వచ్చినట్లు తెలుస్తోంది.




న్యాయస్థానాల తీర్పులు సైతం గత ప్రభుత్వ హయాంలో అమలుకు నోచుకోలేదని వైద్య విద్యార్థులు వాపోతున్నారు. తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఏ మాత్రం వెనక్కి తగ్గకపోగా పెంచిన ఫీజులు కట్టాల్సిందేనని తెగేసి చెబుతున్నారు.న్యాయస్థానం తీర్పు వచ్చింది కదా అని ఎవరైనా ఎదురు మాట్లాడే ప్రయత్నం చేస్తే,మేము సుప్రీంకోర్టుకు వెళ్తున్నాం అక్కడ చూసుకుంటామని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు.కొంతమంది తల్లిదండ్రులు బ్యాంకు గ్యారంటీలను సైతం ఇచ్చి ఉన్నారు కనుక భవిష్యత్తులో ఉన్నత న్యాయస్థానాలు ఏ తీర్పు ఇచ్చిన ,ఆ తీర్పుకు కట్టుబడి అదనపు ఫీజు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులు చెబుతున్న మాటలను ప్రవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

**అక్రమంగా కళాశాలల వద్దే ఒరిజినల్ సర్టిఫికెట్స్:**

ఎస్సెస్సి నుండి మొదలుకొనిఅన్ని స్టడీ సర్టిఫికెట్స్ తాము వైద్య విద్యను అభ్యసించిన ప్రైవేటు మెడికల్ కళాశాలలోనే ఉండడంతో అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా మారామని వారి ఆవేదనను, ఆందోళన వెలిబుచ్చున్నారు.ఒరిజినల్ సర్టిఫికెట్స్ లేనికారణంగామాకు అందివచ్చిన అవకాశాలు సైతం చేజారి పోతున్నాయం టున్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ కోసం కళాశాలల వద్దకు వెళ్తే కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటి వేస్తున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన సైతం పనిచేయడానికి కూడా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఉంటేనే అవకాశాలు కల్పిస్తున్నారు.ఏ మాత్రం పనికిరాని కస్టోడియన్ సర్టిఫికెట్ ను విద్యార్థుల చేతిలో పెట్టి తమ పని అయిందని చేతులు దులుపుకుం టున్నారన్నారు.దీంతో

- కస్టోడియన్ సర్టిఫికెట్ ఇచ్చి గెంటివేత
- ఒరిజినల్స్ కు లక్షల్లో డిమాండ్ చేస్తున్న వైనం
- అవకాశాలు చేజారి పోతున్నాయంటూ విద్యార్థుల ఆవేదన
- రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తులు
- ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్న బాధిత విద్యార్థులు

అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా తమ పిల్లలు మిగిలిపోతున్నారని తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణనాతీతం అనే చెప్పవచ్చు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి:**

గత ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు అనుకూలంగా, ఉన్న ఫీజుని అమాంతం రెట్టింపు చేసి మమ్మల్ని ఆర్థిక దోపిడీ చేసే ప్రయత్నం చేసిందన్నారు.గత ప్రభుత్వానికి పలుమార్లు మా సమస్యను విన్నవించినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ దఫా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా యొక్క పిల్లల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకే ప్రవేట్ మెడికల్ కళాశాలలు ఉన్నందున మా గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. అన్ని వైద్య విద్య అర్హతలు ఉండి,రోడ్డున పడ్డ మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని తెలంగాణ ముఖ్యమంత్రిని సవినయంగా వేడుకుంటున్నారు.

**ఉద్యమ కార్యాచరణకు సమాలోచనలు :** గత అనేక పర్యాయాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెడచెవిన పెడుతుండడంతో బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యలో ఖమ్మం కేంద్రంగా బాధిత వైద్య విద్యార్థిని,విద్యార్థులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొనిభవిష్యత్తు ఉద్యమకార్యాచరణను ఏ విధంగా చేయాలి అనే దానిపై సమాలోచనలు చేసుకున్నట్లు తెలు స్తోంది. ఒరిజినల్ సర్టిఫికెట్స్ , ప్రభుత్వం ద్వారాకళాశాలలు పొందిన ఫీజు రియంబర్స్మెంట్ అక్రమాలపై, తదితర సమస్యలపై ఆందోళనలు చేయడానికి టైం టేబుల్ తయారు చేసుకున్నట్లు తెలుస్తోంది.

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: విద్యా శాఖ, గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్టాన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని షహెజాది జౌరిన్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది. ఇటీవల పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలకు జిల్లాలో ని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జౌరిన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. కాగా ఈ నెల 21న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న జౌరిన్ ను సోమవారం పాఠశాల ఆవరణలో ప్రదానోపాద్యాయులు అరుణ, సోషల్ టీచర్ దూర్ దే హాన్ లు ప్రశంసా పత్రం అందించి అభినందనలు తెలిపారు. కాగా జౌరిన్ గతంలో గణిత ప్రతిభ పాటవ పోటీల్లో గణిత టీచర్ అయేషా ప్రోత్సహంతో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం. ఈ సందర్భంగా పలువురు జౌరిన్ ను అభినందనలతో ముంచెత్తుతూ, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాల పేరును ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు.

## పంతకాని శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: బీసీ ఉద్యమకారుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు, పంతకాని శ్రీనివాస్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం రాత్రి హైదరాబాదులోనీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ పంత కానీ శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేశారు. బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ పంతకాని శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని కృషిని గుర్తించి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలేజాతీయ అవార్డు గ్రహీత పంతకానీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బి ఎస్ ఏ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎంగౌతం, స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ప్రతినిధులు మట్ట ప్రభాత్ కుమార్, బాలయోగి, షాజీ, తాటి కంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో ఎండగడతాం



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: ఆరు గ్యారంటీలు, రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నదని బి, ఆర్, ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ, మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలమేరకు సోమవారం పట్టణంలోని వరంగల్ రోడ్ సెంటర్లో,దుగ్గొండి మండలం వరంగల్ ప్రధాన రహదారి గిర్ని బావిలో పార్టీ శ్రేణులు, రైతులతో ధర్నా చేశారు. ధర్నా సందర్భంగా ప్రజల రాకపోకలకు అంతరాయం వాటిల్లింది. గిర్ని బావిలో గంటపాటు రాకపోకలు నిలిచి పోయాయి. నర్సంపేటలో ఎస్.ఐ రవి కుమార్, అరుణ్ దుగ్గొండి ఎస్ ఐ ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు.అనంతరం నర్సంపేటలో అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ, గిర్ని బావిలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి, ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాకింద ఎకరాకు 7500 సంవత్సరానికి 15 వేలు ఇస్తామని 12 వేలు ఇవ్వడం మోసం కదా అంటూ విమర్శలు చేశారు. రైతు కూలీలకు, కౌలు రైతులకు అనేకహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ మాజీ కౌన్సిలర్స్ మండల. శ్రీనివాస్, పుల్లూరి స్వామి, దుగ్గొండిలో ఎన్, ఆర్, ఐ శానబోయిన రాజే కుమార్తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 6: అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కుల) రూపంలో తాండూర్ మండలంలోని కాసిపేట గ్రామంలో పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మేకర్తి తిరుపతి,వినోద లకు లబ్దిదారులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులను అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి నేల సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు మండలంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అన్న రవేష్,రుకుం సంతోష్,చీర్ల నారాయణ, గోపాల్,గోపి,గోవర్ధన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో రూ. 24.05 కోట్లతో

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 06: మంథని మున్సిపల్ పరిధిలో రూ. 24.05 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం శంకుస్థాపనలు చేయనున్నారు. మంగళవారం ఉదయం టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మంథని మున్సిపాలిటి పరిధిలోని శ్రీరామ్ నగర్ వద్ద రూ. 6.71 కోట్లతో (సెంట్రల్ లైటింగ్) శ్రీరామ్ నగర్ నుండి మాత శిశు హాస్పిటల్ వరకు, పోచమ్మవాడ ఎక్స్ రోడ్డు నుండి ఆర్టీసీ బస్ డిపో వరకు, హాస్పిటల్ కాటారం రోడ్డు, గిట్ల రమణారెడ్డి విగ్రహం, పోచమ్మ వాడ, మార్కెట్ యార్డ్, గంగాపూర్ ఎక్స్ రోడ్, కూచిరాజుపల్లి ఎక్స్ రోడ్, శ్రీరామ్ నగర్ వరకు ఐమస్ లైట్స్ సోలార్ పనుల కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మంథని మున్సిపాలిలోని ఫైర్ స్టేషన్ వద్ద రూ.



8.14 కోట్లతో సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సైడ్ డ్రెన్స్, సిసి రోడ్ల నిర్మాణం పనుల కోసం ఆయన శంకుస్థాపన చేయనున్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మంథని మున్సిపాలిలోని పాత సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ వద్ద రూ.9.20 కోట్లతో మంథని మునిసిపాలిటీ నూతన భవన నిర్మాణానికి, డంపింగ్ యార్డ్, సిగ్రేషన్ షెడ్, డి ఆర్ సి సి కంపోస్ట్ షెడ్, ఆఫీస్ రూమ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జి, పెద్దపల్లి నుండి మంథని రోడ్డు పట్టణ పరిధి ప్రారంభంలో ఆర్చి నిర్మాణం,గోదావరిఖని నుండి మంథని రోడ్డు పట్టణ పరిధి ప్రారంభంలో ఆర్చి నిర్మాణం, కాటారం నుండి మంథని రోడ్డు పట్టణ పరిధి ప్రారంభంలో ఆర్చి నిర్మాణం పనుల కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపనలు జరగనున్నాయి.

### సి.ఎం. కప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీ

పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 06: పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్ పోటీల్లో పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ 9వ తరగతి విద్యార్థిని స్ఫూర్తి జిల్లాలో ఎంపికై 2న హైదరాబాద్ యూసుఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నది. ఈ సందర్భంగా సోమవారం స్ఫూర్తిని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యార్థులు డ్రగ్స్ మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి

**ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**గోదావరిఖని ఏసీపి మడత రమేష్**



కమాన్‌పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 06 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జూలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ . . చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత నేడు పెడదారిన పడుతుందని గంజాయి మద్యం ధూమపానానికి అలవాటు అవుతున్నారని అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇస్తే తండ్రి యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.. ముఖ్యంగా



యువత విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో తల్లిదండ్రులకు ఖర్చుతో కూడిన పని అని అన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడుగాలవాటులకు దగ్గరవుతున్నారని అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందని అన్నారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు మరియు దినసరి కూలీలు చేసుకుంటూ మీ మిమ్ములను చదివించడం జరుగుతాయని అన్నారు. వారిని వేధించి ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని కోరడం సరికాదని వారు కైకలి కూలి చేసి మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు మరియు మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏ ఎస్ ఐ లు రహీం ఖలీల్ ఖాన్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సినిమా

## శ్రీదేవికి తగ్గ వారసురాళ్లు



అతిలోక సుందరి శ్రీదేవితోపాటు ఆమె కూతుళ్లకూ స్టయిలిస్ట్‌గా పనిచేయడం.. తన వృత్తిజీవితానికి పరిపూర్ణత తీసుకొచ్చిందని అంటున్నది బాలీవుడ్ టాప్ స్టయిలిస్ట్ తాన్య ఘావ్రీ! ఒకే కుటుంబానికి చెందిన రెండు తరాలను మరింత అందంగా చూపించడం.. తన కెరీర్‌లోనే గొప్ప విషయమని చెప్పుకొచ్చింది. శ్రీదేవికి స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన తాన్య.. ఇప్పుడు జాన్వీకపూర్, ఖుషీకపూర్ కోసం కూడా పనిచేస్తున్నది. ఇటీవల ఓ యూట్యూబ్ చానెల్‌తో మాట్లాడుతూ.. శ్రీదేవి కుటుంబంతో తనకున్న అనుభవాలను పంచుకున్నది.'శ్రీదేవి దగ్గర స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించినప్పుడు నేను చాలా చిన్నదాన్ని. ఆమె నన్ను చాలా ప్రేమగా చూసేవారు. ఫ్యాషన్‌రంగం, కెరీర్‌కు సంబంధించిన అనేక విషయాలను ఓపికగా చెప్పేవారు' అంటూ శ్రీదేవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నది తాన్య. ఇక జాన్వీ-ఖుషీ గురించి చెబుతూ.. వారిద్దరి స్టయిల్ వారి తల్లినే పోలి ఉంటుందని చెప్పుకొచ్చింది. ఖుషీ చాలా ఇన్‌పుట్స్ ఇస్తే.. జాన్వీ సృజనాత్మకంగా ఆలోచిస్తుందనీ అంటున్నది. వయసులో చిన్నవారే అయినప్పటికీ.. ఫ్యాషన్‌రంగంపై వారికి మంచి పట్టుందనీ, తమ తల్లిలాగే అన్ని విషయాలపైనా శ్రద్ధ చూపుతారని చెబుతున్నది. ఇక, బాలీవుడ్‌లో టాప్ స్టయిలిస్ట్ అయిన తాన్య.. మాజీ టెస్ట్ క్రికెటర్ కర్షణ్ ఘావ్రీ కూతురు. ముంబయిలో పుట్టిపెరిగింది. న్యూయార్క్‌లో ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేసింది. భారత్‌కు తిరిగొచ్చాక బాలీవుడ్ సెలెబ్రిటీ స్టయిలిస్ట్‌గా కొనసాగుతున్నది.

## సీఎం కావాలనుకుంటున్నా!



ఓ కథానాయిక ఇరవైఏండ్లకుపైగా స్టార్‌డమ్‌ను కాపాడుకోవడం నేటి తరంలో అంత సులభం కాదు. కానీ త్రిష ఆ ఘనతను సాధించింది. తన సమకాలీన నాయికలు చాలా మంది సినిమాలకు గుడ్‌బై చెప్పి వైవాహిక జీవితంలో స్థిరపడగా, త్రిష మాత్రం ఇప్పటికీ తిరుగులేని ఇమేజ్‌తో కెరీర్‌లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఐదు భారీ చిత్రాల్లో నటిస్తుందంటే ఆమె క్రేజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలావుండగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమిళనాడు సీఎం కావాలన్నది తన బలమైన కోరికని త్రిష చెప్పింది. ప్రజాసేవతో పాటు సామాజిక మార్పులు రాజకీయాల వల్లే సాధ్యమని అభిప్రాయపడింది. ఆమె వ్యాఖ్యలు తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆ మాటల వెనక మతలబు ఏంటోనని చర్చ నడుస్తున్నది. త్రిష వంటి సూపర్‌స్టార్‌డమ్ ఉన్న కథానాయిక రాజకీయ కోణంలో చేసిన వ్యాఖ్యలను అంత ఈజీగా కొట్టి పారేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాట రాజకీయాలు, సినిమాలకు విడదీయరాని సంబంధం ఉన్న విషయం తెలిసిందే. అగ్ర హీరో దళపతి విజయ్ సైతం సినిమాల నుంచి తప్పుకొని సొంత పార్టీతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో త్రిష వ్యాఖ్యలు తమిళనాట ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## త్రివిక్రమ్‌పై ఫిర్యాదు చేసినా పట్టించుకోలే పూనమ్



పూనమ్ కౌర్ తాజాగా నెట్టింట షేర్ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో సంచలనంగా మారింది. అందులో ఆమె దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై చేసిన విమర్శలు పెద్ద చర్చకు దారితీశాయి. "త్రివిక్రమ్‌పై నేను ఫిర్యాదు చేసాను, కానీ మా అసోసియేషన్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు" అంటూ ఆమె తన బాధను వ్యక్తం చేసింది. అంతేకాకుండా, తన ఆనందం, ఆరోగ్యం, జీవితాన్ని త్రివిక్రమ్ నాశనం చేశారని, అతనికి ఇండస్ట్రీలోని ప్రముఖులు ఇంకా మద్దతు ఇస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. పూనమ్ తన ట్వీట్‌లో, త్రివిక్రమ్ వల్ల తన జీవితంలో వచ్చిన ఇబ్బందులను వివరిస్తూ, తన ఫిర్యాదును ఎవరూ పట్టించుకోలేదని మండిపడింది. "నన్ను న్యాయంగా రక్షించే ప్రయత్నం చేయలేదని" ఆమె తీవ్రంగా విమర్శించింది. ఆమె ఈ విషయంలో ఇండస్ట్రీ పెద్దల నిర్లక్ష్యం గురించి కూడా ప్రస్తావించింది. పూనమ్ కౌర్ ట్వీట్‌కు 'మా' (మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) కూడా స్పందించింది. "మా దగ్గర పూనమ్ కౌర్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి రాతపూర్వక ఫిర్యాదు రాలేదు," అని 'మా' కోశాధికారి శివబాలాజీ వెల్లడించారు. అంతేకాకుండా, "అసోసియేషన్‌ను ఆశ్రయించకుండా ఇలాంటి విషయాలను సోషల్ మీడియాలో ఉంచడం వల్ల సమస్యలు పరిష్కారం కావు," అని ఆయన పేర్కొన్నారు.

న్యాయసేవలు తీసుకోవడం లేదా అసోసియేషన్‌కు అధికారిక ఫిర్యాదు అందించడం ద్వారా మాత్రమే తగిన చర్యలు తీసుకోవచ్చని శివబాలాజీ సూచించారు.'మా' అసోసియేషన్ నుంచి వచ్చిన ఈ ప్రకటనపై పూనమ్ ఎలా స్పందిస్తుందో అనే ఆసక్తి అందరిలో నెలకొంది. పూనమ్ ఇప్పటివరకు తన ఆరోపణలను స్పష్టంగా వివరించలేదు. ఆమె గతంలోనూ సోషల్ మీడియాలో పరోక్షంగా త్రివిక్రమ్‌పై విమర్శలు చేసినప్పటికీ, ఈసారి మాత్రం ఆయన పేరును స్పష్టంగా ప్రస్తావించడం చర్చనీయాంశమైంది.త్రివిక్రమ్ మరియు పూనమ్ కౌర్ మధ్య గల అసలు వివాదం ఏంటో, వారి మధ్య ఎలాంటి విషయాలు జరిగాయో అనేది ఇప్పటికీ అనుమానంగానే ఉంది.

## నయనతారకు మరో షాక్.. చంద్రముఖి నిర్మాతలు నోటీసులు



'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతారకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఈ డాక్యుమెంటరీ విషయంలో నయన్ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ తమిళ స్టార్ ధనుష్ రూ.10 కోట్లకు దావా వేశారు. తాజాగా 'చంద్రముఖి' నిర్మాతలుకూడా నయన్‌కు లీగల్ నోటీసులుఇచ్చారు. చంద్రముఖి చిత్రంలోని కొన్ని క్లిప్పింగ్స్‌ను అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో వాడుకున్నారంటూ చిత్ర నిర్మాతలు నెట్‌ఫ్లిక్స్‌తోపాటు నయన్‌కు నోటీసులు జారీ చేశారు. రూ.5 కోట్లు పరిహారం కింద చెల్లించాలని అందులో డిమాండ్ చేశారు. ఈ నోటీసులపై నయన్ ఇంకా స్పందించలేదు.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## కుబేర ఆగమనానికి రంగం సిద్ధం?



'లవ్‌స్టోరీ' తర్వాత శేఖర్ కమ్ముల ప్రకటించిన సినిమా 'కుబేర'. 'ధనుష్ హీరోగా, అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈ సినిమా రూపొందుతున్నది' అనే ప్రకటన వెలువడిన మరుక్షణమే సినిమాపై బజ్ ఓ స్థాయిలో క్రియేటయ్యింది. ఈ సినిమా మొదలై దాదాపు రెండేళ్లు కావొస్తున్నది. షూటింగ్ కూడా నిదానంగా సాగుతున్నది. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ధనుష్ నుంచి 'సార్' , 'రాయన్' సినిమాలు విడుదలయ్యాయి. 'ఇడ్లీ కడై' కూడా ఏప్రిల్ 10న విడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. దాంతో 'కుబేర' రిలీజ్ ఎప్పుడవుతుంది? అనేది ప్రేక్షకులకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే.. లేటెస్ట్ బజ్ ప్రకారం 'కుబేర' రిలీజ్ డేట్ లాక్ అయినట్టు తెలుస్తున్నది. ఈ ఏడాది జూన్ 20న ఈ సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. సునీల్ నారంగ్, పుస్కూరు రామ్మోహన్‌లతో కలిసి శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడు.

## బాహుబలి 2 రికార్డ్ బ్రేక్.. అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ వరల్డ్‌వైడ్ కలెక్షన్లు ఇవే




సుకుమార్ డైరెక్షన్‌లో ఐకాన్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లు రాబడుతోంది.

వరల్డ్ వైడ్‌గా పుష్ప 2 ది రూల్ వసూళ్లకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. పుష్పరాజ్ గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూనే ఉన్నాడు. ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ 32 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1831 కోట్లు గ్రాస్ రాబట్టి.. బాహుబలి 2 (రూ.18,10.60 కోట్లు) రికార్డ్‌ను బ్రేక్ చేసింది. భారత్‌లో అత్యధిక వసూళ్లు (హయ్యెస్ట్ గ్రాస్) సాధించిన సినిమాగా.. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఈ మేనియా ఇలాగే కొనసాగితే త్వరలోనే 2 వేల కోట్ల క్లబ్‌లోకి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు ట్రేడ్ పండితులు. ఓపెనింగ్ డేన జవాన్, ఆర్ఆర్ఆర్ రికార్డును బద్దలు కొట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన పుష్ప 2 ది రూల్ ఇప్పటికే బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ.806 కోట్లు గ్రాస్ వసూళ్లు చేసి నంబర్ 1 స్థానంలో నిలిచింది. 31 రోజుల్లో ఈ ఫీట్ నమోదు చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో వచ్చిన సీక్వెల్‌లో కన్నడ సోయగం రష్మిక మందన్నా, ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.